TIMES OF VARTHA (15-08-24)M_times of varha main (13-2).qxd 8/15/2024 6:57 AM Page 1

టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్దన్ రెడ్డి

తెలంగాణ | గురువారం, 15 - ఆగష్టు - 2024 | సంపుటి : 16 | సంచిక : 21 | పేజీలు 09 | వెల : 6/-

ప్రపంచంతోనే పోటీ

- పదేండ్లలో రూ.లక్షకోట్ల ఆర్థికాభివృద్ధే లక్ష్యం
- ఫ్యూచర్ సిటీదే భవిష్యత్ : కాగ్నిజెంట్ క్యాంపస్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పారిశ్రామికాభివృద్ధిలో ప్రపంచంతోనే తాము పోటీ పడుతున్నామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే పదేండ్లలో తెలంగాణ రూ.లక్షకోట్ల ఆర్థికాభివృద్ధి సాధించాలనేదే తమ లక్ష్యమని చెప్పారు. విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చిన ఆయన బుధవారంనాడిక్కడి కోకాపేటలో కాగ్నిజెంట్ సంస్థ నూతన క్యాంపస్‌ను ప్రారంభించారు. ప్రపంచ అవసరాలు తీర్చేలా అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌కు 430 సంవత్సరాల చరిత్ర ఉందనీ, ఈ నగర వ్యవస్థాపకుడు కులీకుతుబ్ షా నుంచి తన వరకు ఎవరు పాలించినా, వ్యవస్థలు మారినా, విధానాలతో సంబంధం లేకుండా అందరూ దీని అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారగానే ఇక్కడి నుంచి పెట్టుబడులు అక్కడి తరలిపోతాయనే చర్చను కొందరు ప్రారంభించారనీ, కానీ తన పోటీ పొరుగురాష్ట్రాలతో కాదనీ, ప్రపంచంతోనే అని స్పష్టం చేశారు. 1992లో ఐటీ పరిశ్రమలకు నాటి ముఖ్యమంత్రి నేదురు మల్లి జనార్దన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తే, ఆ తర్వాత వచ్చిన ముఖ్య మంత్రులు చంద్రబాబునాయుడు, రాజశేఖర్‌రెడ్డి దాని అభివృద్ధిని కొనసాగిస్తూ, సైబరాబాద్ నిర్మించారని తెలిపారు. తాము నూతనం గా నిర్మించబోయే భవిష్యత్ సిటీలో ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విస్తరణ జరుగుతుందని స్పష్టం చేశారు. పదిరోజుల తన విదేశీ పర్యటనలో రూ.31,500 కోట్ల పెట్టుబడులు పెట్టి, 30,750 మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించేలా ఒప్పందాలు జరిగాయన్నారు. త్వరలోనే మరిన్ని ఒప్పందాలు జరుగుతాయనీ, పెట్టుబడులకు సంబంధించి సమావేశాల నిర్వహణ కోసం ఇన్వెస్టర్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కాగ్నిజెంట్ సంస్థ విస్తరణకు ప్రభుత్వం తరఫున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న రెండో సంస్థగా కాగ్నిజెంట్ గుర్తింపు పొందిందనీ, 2002లో

మిగతా 9లో..

మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని కాంగ్రెస్ అప్పుల ఊబిలోకి నెట్టింది

- ఒక్క కొత్త ప్రాజెక్ట్ కూడా లేకుండానే 8 నెలల్లో రూ.50 వేల కోట్ల అప్పులా?
- 500 కోట్ల ఆర్థిక సంఘం నిధులు పంచాయతీలకు ఎప్పుడు ఇస్తారు?
- 2,100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించారు?
- ప్రభుత్వంపై కేటీఆర్ ధ్వజం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో మార్పు తెస్తామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. 2023 నాటికి రాష్ట్రం రూ.5,900 కోట్ల మిగులు బడ్జెట్‌తో ఉంటే ఒక కొత్త ప్రాజెక్టు కూడా లేకుండానే 8 నెలల్లో రూ.50 వేల కోట్ల అప్పులు ఎందుకు చేశారని బుధవారం ఎక్స్ వేదికగా ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర సంపద పెంచిన బీఆర్ఎసపై అప్పులు, అప్పులు అంటూ తప్పుడు ప్రచారంచేసి ప్రజలను తప్పుదోవ పట్టించారన్నారు. తమను నిందించిన కాంగ్రెస్ అన్ని రికార్డులను బద్దలు కొడుతూ అప్పులు చేయటంలో టాప్‌లో నిలు స్తోందని, దీనికి ఆ పార్టీ ప్రభుత్వం సమా ధానం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పదవీ కాలం ముగిసే నాటికి రాష్ట్రంపై రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల కోట్ల అప్పుల భారం పడటం ఖాయమని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ పల్లెలు, పట్టణాల్లో పాలన పడకేసిందని, పారిశుధ్యం, డ్రైనేజీ నిర్వహణను కూడా పట్టించుకోవడం లేద న్నారు. కనీసం దోమల మందుకు కూడా నిధులు లేకపోవడంతో పంచాయతీల్లో డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు విజృంభి స్తున్నాయన్నారు. అటు కేంద్రం, ఇటు రాష్ట్ర

ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు నిలిచి పోవడంతో పంచాయతీల నిర్వహణ తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు. బీఆర్ఎస్ పాలన లో ప్రతి నెలా పంచాయతీలకు రూ.275 కోట్లు విడుదల చేశామని, కాంగ్రెస్ పాలనలో పెండింగ్ బిల్లులు చెల్లించమంటే 1,800 మంది మాజీ సర్పంచ్‌లను నిర్బంధాలు, అక్రమ అరెస్టులతో ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.

మిగతా 9లో..

సుంకిశాలపై సర్కార్ సీరియస్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సుంకిశాలలో జరిగిన సంఘటన నేపథ్యంలో పురపాలక శాఖ సంబంధి త అధికారులపై వేటు వేసింది. ఈ మేరకు బుధవారం వా రిని సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసింది. సుంకివాల ప్రాజెక్టు కార్యకలాపాలకు సంబంధించి జలమండలికి చెందిన 4 అధికారులను బాధ్యులుగా పురపాలక శాఖ గుర్తించింది. సీజీఎం కిరణ్, జీఎం మరియరాజ్, డీజీఎం ప్రశాంత్, మేనేజర్ హరీశ్‌లను స స్పెండ్ చేస్తూ పురపాలక శాఖ కార్యదర్శి దానకిశోర్ ఆదేశాలు జారీ చేశారు. సుంకిశాల ప్రాజెక్ట్ ఎగ్జిక్యూష న్ కోసం మొత్తం పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తున్న డైరెక్టర్ (ప్రాజెక్ట్)ని అతని బాధ్యతల నుండి డిశ్చార్జ్ చే యడం తప్పనిసరి అని ప్రభుత్వం నిర్దేశించింది. జలమండలి డైరెక్టర్ (ప్రాజెక్ట్ -II) డి. సుదర్శన్‌ను బదిలీ చేసి నాన్ ఫోకల్ పోస్టులో నియమించాలని జలమండలి ఎండికి ఆదేశాలు జారీచేసింది. డైరెక్టర్ (ప్రాజెక్ట్ III)పోస్టులో జలమండలికి చెందిన మరో సమర్థవంతమైన అదికారిని నియమించాలని మేనేజింగ్ డైరెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశించింది.

ముస్తాబైన ఎర్రకోట

- పంద్రాగస్టుకు కట్టుదిట్టమైన భద్రత
- ఆరు వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం
- ఆయా రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 2 వేల మంది సంప్రదాయ వేషధారణ

న్యూఢిల్లీ : 78వ స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు ఢిల్లీలోని ఎర్రకోట ముస్తాబైంది. ఈ వేడుకలకు దాదాపు ఆరు వేల మంది ప్రత్యేక అతిథులను ఆహ్వానించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించనున్నారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ చెక్‌పాయింట్లు పెట్టారు. ఇంటెల్‌జెన్సీ ఆదేశాల మేరకు వాహనదారులను విస్తతంగా తనిఖీ చేస్తున్నారు. రోడ్లపై భారీ స్థాయిల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఢిల్లీలో భారీగా భద్రతా బలగాలు మోహరించాయి.వివిధ రంగాల్లో రాణించిన, ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన వారిలో కొందరిని కేంద్రం ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించింది. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న దేశ క్రీడాకారులకూ ఆహ్వానం పంపింది. దాదాపు 400 మంది పంచాయతీరాజ్ సంస్థల మహిళా ప్రతినిధులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు సంబంధిత మంత్రిత్వ శాఖ తెలిపింది. సుమారు 45 మంది లఖ్‌పతీ దీదీలు, 30 మంది డ్రోన్ దీదీలను కూడా ఆహ్వానించినట్టు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.

ఈ ఘనమైన వేడుకను చూడటానికి వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన దాదాపు 2,000 మంది సంప్రదాయ వేషధారణలో హాజరయ్యేందుకు ఆహ్వానించారు. మైగవ్, ఆకాశవాణి భాగస్వామ్యంతో రక్షణ మంత్రిత్వ శాఖ నిర్వహించిన వివిధ ఆన్‌లైన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన 3,000 మంది కూడా వేడుకల్లో భాగమవుతారు. యువత, ఆదివాసీ సమాజం, రైతులు, మహిళలు, ఇలా రకరకాల జీవన విధానాలకు చెందిన వారు ప్రత్యేక అతిథులుగా రానున్నారు. వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల సహకారంతో వేర్వేరు రంగాల్లో ఘనత సాధించిన వారు కూడా ప్రత్యేక అతిథులుగా వేడుకలకు హాజరవుతారు. ఎర్రకోటకు రాగానే ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ సహాయ మంత్రి సంజరు సేథ్, రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్ అరమానే స్వాగతం పలుకుతారు. ఢిల్లీ ప్రాంత జనరల్ ఆఫీసర్ కమాండింగ్(జీఓసీ)లెఫ్టినెంట్

మిగతా 9లో..

రాష్ట్రం నుంచి రాజ్యసభకు అభిషేక్ సింఘ్వి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ నుంచి రాజ్యసభ అభ్యర్థి గా అభిషేక్ మను సింఘ్వీని కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. ఈ మేరకు బుధవారం ఎఐసిసి ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ ప్రకటించా రు. కె.కేశవరావు రాజీనామాతో తెలంగాణలో రాజ్యసభ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. రాజ్యసభలోని 12 స్థానాల్లో ఉప ఎన్నికలకు రంగం సిద్ధమైంది. తెలంగాణ సహా తొమ్మిది రాష్ట్రాలకు చెందిన ఈ ఖాళీలకు సంబంధించి సెప్టెంబరు 3న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం (ఇసి) ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. సార్వత్రిక ఎన్నికల్లో రాజ్యసభ సభ్యులు పీయూష్ గోయల్, సర్బానంద సోనోవాల్, జ్యోతిరాదిత్య సింధియా, కామఖ్య ప్రసాద్ తస(బిజెపి), మీసా భారతి (ఆర్‌జెడి), వివేక్ ఠాకుర్ (బిజెపి), దీపేంద్రసింగ్ హుడా (కాంగ్రెస్), ఉదయన్ రాజే భోస్లే (బిజెపి), కె.సి.వేణుగోపాల్ (కాంగ్రెస్), బిప్లబ్ కుమార్ దేబ్ (బిజెపి) లోక్‌సభకు ఎన్నికయ్యారు. వారి రాజీనామాలతో రాజ్యసభలో ఖాళీలు ఏర్పడ్డాయి. అలాగే తెలంగా ణలో బిఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యుడిగా ఉన్న కె.కేశవరావు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరడంతోపాటు ఒడిశాలో బిజెడి ఎంపీ మమతా మొహంత తన పదవికి, పార్టీకి రాజీనామా చేయడంతో ఆ స్థానాలకూ ఉప ఎన్నికలు జరుగుతున్నాయి.

కొత్త ఎంఎల్‌సిల నియామకాలను ఆపలేం

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గవర్నర్ కోటా ఎంఎల్‌సిల నియామకం కేసులో తెలంగాణ ప్రభుత్వాని కి బుధవారం సుప్రీంకోర్టులో ఊరట లభిం చింది. గవర్నర్ కోటా ఎంఎల్‌సిల నియామకంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీం కోర్టు స్టే విధించింది. దీంతో తెలంగాణ ప్రభుత్వానికి పెద్ద రిలీఫ్ దక్కినట్లయింది. తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకూ స్టే అమలులో ఉ ంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం వెల్లడించింది. గత ప్రభుత్వం నియమించిన తమను కాదని కొత్త ప్రభుత్వం ఎంఎల్‌సిలను నియామకం చేప ట్టడంపై బిఆర్ఎస్ నేతలు దాసోజు శ్రావణ్, కుర్ర సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కొత్త ఎంఎల్‌సిల నియామకాన్ని నిలుపు దల చేయాలని పిటిషన్‌లో కోరారు. కొత్త ఎంఎల్‌సిలను నియమించకుండా స్టే విధించాలని కోరారు. అయితే స్టే ఇచ్చేందుకు ధర్మాసనం నిరాకరి ంచింది. కొత్తగా ఎంఎల్‌సిలను నియమించకుండా స్టేటస్ కో విధించాలని పిటిషనర్ తరపు న్యాయవాది కపిల్ సిబల్ కోర్టును అభ్యర్థించారు. గవ ర్నర్ నామి నేట్ చేయడాన్ని తాము అడ్డుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. కొత్త ఎంఎల్‌సిల నియామకాన్ని అడ్డుకుంటే గవర్నర్, ప్రభుత్వ హక్కులు హరిం చినట్లు అవుతుందని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఎంఎల్‌సిలను ఎప్పటికప్పుడు నియామకాలు చేపట్టడ మన్నది ప్రభుత్వ విధి అని పేర్కొంది. విచారణను నాలుగు వారాల పాటు వాయిదా వేసింది. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ నియామకాలను గవర్నర్ పక్కన పెట్టారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత

కోదండరాం, అమీర్ అలీఖాన్ ను ఎంఎల్‌సిలుగా ఆమోదం తెలిపారు. వీరిద్దరి నియామకంలో గవర్నర్ పరిధి దాటి వ్యవహరించారని దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించారు. ఎంఎల్‌సి నియామక గెజిట్ కొట్టివేస్తూ కోదండరాం, అమీర్ అలీఖాన్ నియామకంపై స్టే విధిస్తూ హైకోర్టు తీర్పు ఇచ్చింది. హైకోర్టు ఇచ్చిన తీర్పు పై బుధవారం సుప్రీంకోర్టు స్టే విధిస్తూ నిర్ణయం వెల్లడించింది.

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 15-08-2024

ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయ బదిలీలు చేపట్టాలి

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

ఆదర్శ పాఠశాలల ఉపాధ్యాయులకు బదిలీలను చేపట్టాలని బుధవారం బాన్సువాడ గ్రామీణ మండలం కొత్త బాద్ ఆదర్శ పాఠశాల ఆవరణలో టీజీఎం ఎస్‌టిఎఫ్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ విభాగాలకు బదిలీలు నిర్వహించిన ప్రభుత్వం, మాడల్ స్కూల్ ఉపాధ్యాయుల బదిలీల విషయంలో తస్కారం చేస్తుందన్నారు. 21న ధర్నా చౌక్ లో జరిగే నిరాహార దీక్షలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఫకీరయ్య తోపాటు ఉపాధ్యాయులు రాజారెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

శ్రీ ఆది బసవేశ్వర ఆలయంలో నూతనంగా విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

శ్రీ సద్గురు సోమలింగ శివచార్య మహారాజ్ఆస్థానపీఠం అయినా బోర్లాం ఆది బసవేశ్వర ఆలయం వద్ద గత కొన్ని రోజుల నుండి విద్యుత్ పోల్స్ శిధిలావస్తాలకు చెందగా విద్యుత్ శాఖ. డి ఈ.ని ఏ డి ఈ ని, కోరగా సీనియర్ లైన్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్, పర్యవేక్షించి విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సద్గురు సోమలింగ శివాచార్య మహారాజ్ ,తెలంగాణ ఉద్యమా ఫోరం డివిజన్ ప్రధాన సలహాదారుడుపట్లోళ్ల దేవేందర్ రెడ్డి, శ్రీ పాల్, శ్రీధర్ పూజారి, కాంట్రాక్టర్ నెహ్రూ, మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్ ,మంద సాయిలు ,దిలీప్, డ్రైవర్ హనుమాన్లు, పెద్దమన్నే సాయిలు, గ్రామస్తులుతదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఉచితంగా క్రికెట్ కిట్ అందించిన బిజెపి నియోజకవర్గ నాయకుడు శ్రీనివాస్ గార్గే..

టైమ్స్ ఆఫ్ వార్త-బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయి పేట్ గ్రామ యువకుల బృందానికి బుధవారం బిజెపి బాన్సువాడ నియోజకవర్గం నాయకులు శ్రీనివాస్ గార్గే ఆధ్వర్యంలో దేశాయిపేట్ క్రికెట్ టీం వారికి ఉచిత క్రికెట్ కిట్ ను అందించడం జరిగింది. అనంతరం వారితో కలిసి సరదాగా క్రికెట్ ఆడటం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, ఎక్స్ ఎం పి టి సి, దావుగారు డాకయ్య, తోపాటు బిజెపి నాయకులు ముత్యాల సాయిబాబా, రాజాసింగ్, నాగరాజు, ధనుంజయ్, సాయికుమార్, క్రికెట్ టీం సభ్యులు, యువకులు, బిజెపి అభిమానులు, తదితరులు, పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలకూ ఏర్పాట్లు..

పరిశీలించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను బుదవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తో కలసి పరిశీలించారు. మైదానాన్ని పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. జెండా ఏర్పాట్లు, మైదానం సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లను పోలీస్, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. శకటాలు తిరిగే ప్రదేశమును ఏర్పాటు చేసే స్థలాలను చూశారు. వేదిక, సభకు హాజరయ్యే వారు కూర్చోవడానికి సిట్టింగ్ ఏర్పాట్లు పగడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. వాహనాల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా చూడాలన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించాలన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరయ్యే విధంగా చూడాలన్నారు. విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ అధికారులు చూసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి, అదనపు ఎస్పీ మహేందర్, మెదక్ డి.ఎస్.పి ప్రసన్నకుమార్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లా ప్రజలకు 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

సమాచార హక్కు వికాస సమితి

మెదక్ జిల్లా కాన్స్టిట్యూషన్ మెంబర్ బైండ్ల లక్ష్మణ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిది

మెదక్ జిల్లా ప్రజలకు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రజలకు సమాచార హక్కు వికాస సమితి మెదక్ జిల్లా కాన్స్టిట్యూషన్ నెంబర్ బైండ్ల లక్ష్మణ్ 78వ స్వాతంత్ర దినోత్సవ ఘనంగా జరుపుకోవాలని కుటుంబ సభ్యులతో కలసి ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం ఎందుకు జరుపుకుంటారో వివరించారు. భారతదేశంలో స్వాతంత్ర్య దినోత్సవం ప్రతి సంవత్సరం ఆగస్టు 15న జరుపుకుంటారు. బ్రిటిష్ పాలన నుండి భారతదేశం స్వాతంత్ర్యం పొందిన రోజు. ఇది ప్రభుత్వ మరియు ప్రైవేట్ కార్యాలయాలతో పాటు బ్యాంకులు, పాఠశాలలు మరియు కళాశాలలు మరియు దేశంలోని దాదాపు అన్ని ఇతర సంస్థలకు జాతీయ సెలవుదినం . అయితే, ఆగస్ట్ 15, 1948 నాటికి ఇది 78వ స్వాతంత్ర్య దినోత్సవం . స్వాతంత్ర్య సమరయోధులందరికీ నివాళులు అర్పించే అవకాశాన్ని పొందే భారతీయులకు ప్రతి సంవత్సరం ఆగస్టు 15 చాలా పవిత్రమైన రోజు. ఇది జాతీయ సెలవుదినం కాబట్టి, అన్ని ప్రాంతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి మరియు జాతీయ స్థాయి ప్రభుత్వ కార్యాలయాలు జెండా ఎగురవేత కార్యక్రమం తర్వాత మూసివేయబడ తాయి. వాణిజ్య దుకాణాలు కూడా మూసివేయబడవచ్చు. లేదా, పని గంటలు తగ్గించబడవచ్చు. దేశవ్యాప్తంగా పాఠశాల లు, కళాశాలలు విద్యార్థులకు, అవార్డు విజేతలకు వివిధ రకాల పోటీలను నిర్వ హిస్తాయి. ప్రత్యేక పోటీలు మరియు కార్యక్రమాలు ఆన్‌లైన్, ప్రింట్ మరియు ప్రసార ఛానెల్‌ల ద్వారా నిర్వహించబడ తాయి. భారత స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన సినిమాలను టెలివిజన్‌లో ప్రదర్శించవచ్చు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత రాష్ట్రపతి దేశాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఢిల్లీలో, భారత ప్రధాని జెండా ఎగురవేత కార్యక్రమంలో పాల్గొంటారు మరియు ఎర్రకోటలో జాతిని ఉద్దేశించి ప్రసంగిస్తారు. రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలలో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయి. కళాకారులు తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించి, గుర్తింపు పొంది అవార్డులు పొందేందుకు ఈ అవకాశాన్ని పొందుతారు. కొన్ని చోట్ల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను సన్మానిస్తారు. భారత స్వాతంత్ర్య చట్టం 1947 భారత స్వాతంత్ర్య చట్టం 1947 యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పార్లమెంట్ ద్వారా 15 ఆగస్టు 1947న పాలించబడింది. న్యాయ సార్వభౌమాధికారం భారత రాజ్యాంగ సభకు బదిలీ చేయబడింది. కింగ్ జాంక్వీన్ ఎలిజబెత్ తండ్రి, దేశం యొక్క పూర్తి రిపబ్లికన్ రాజ్యాంగాలకు ప్రసారం పూర్తయ్యే వరకు రాష్ట్రానికి నాయకత్వం వహించాడు. ఈనాడు 'జాతిపిత'గా గుర్తింపు పొందిన మహాత్మా గాంధీ ఆధ్వర్యంలో బ్రిటీష్ పరిపాలన నుండి స్వాతంత్ర్యం పొందేందుకు భారతదేశం చాలా కష్టపడింది భారతదేశం 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ పాలనలో ఉంది. పరాయి పాలకుల నుండి స్వాతంత్ర్యం పొందాలని దేశం తీవ్రంగా కోరుకుంది. 1857లో, బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీ చట్టానికి వ్యతిరేకంగా, మొట్టమొదటి క్రూసేడ్ జరిగింది. తరువాత, భారతదేశం యొక్క స్వాతంత్ర్యం కోసం ప్రచారం అనేక పేర్లతో పిలవబడింది, వీటిలో భారతీయ తిరుగుబాటు, 1857 తిరుగుబాటు, గొప్ప తిరుగుబాటు భారతదేశం యొక్క మొదటి స్వాతంత్ర్య యుద్ధం ఉన్నాయి. బ్రిటిష్ వారి నుండి స్వాతంత్ర్యం పొందడంలో మోహన్ దాస్ కరంచంద్ గాంధీ పాత్ర కీలకమైనది. దేశ వ్యాప్తంగా ఎందరో స్వాతంత్ర్య సమరయోధులు ఆయనను అనుసరించారు. స్వాతంత్ర్యానంతరం జవహర్‌లాల్ నెహ్రూ భారతదేశానికి మొదటి ప్రధానమంత్రి అయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవం యొక్క చిహ్నాలు స్వాతంత్ర్య దినోత్సవానికి ప్రతీకగా గాలిపటాలు ఎగరేసే కార్యక్రమం. ప్రజలు మార్కెట్ నుండి వివిధ రంగులు, షేడ్స్ మరియు శైలుల గాలిపటాలను కొనుగోలు చేస్తారు. స్వాతంత్ర్య దినోత్సవానికి చాలా ముఖ్యమైన చిహ్నం ఢిల్లీలోని ఎర్రకోట. ఇది 1947 ఆగస్టు 15 న భారతదేశపు మొదటి ప్రధానమంత్రి భారత జెండాను ఆవిష్కరించిన ప్రదేశం . ఎర్రకోటలో జెండా ఎగురవేయడం భారత ప్రధాని ప్రతి సంవత్సరం స్వాతంత్ర్య దినోత్సవం రోజున ఎర్రకోటపై భారత జెండాను ఎగురవేస్తారు. ఆ తర్వాత, గౌరవనీయులైన ప్రధాన మంత్రి భారతదేశ ప్రజలను, వారి త్యాగాలు, విజయాలు, సవాళ్లు, దేశం కోసం ప్రభుత్వం చూపుతున్న దార్శనికతను గుర్తిస్తూ ప్రసంగం చేస్తారు. జాతీయ జెండాను ఎగురవేయడం అనేది దేశం స్వతంత్ర దేశంగా అభివృద్ధి చెందడంతో పాటు బ్రిటిష్ పాలన ముగింపుకు ప్రతీక. ఎర్రకోటలో జరిగే కార్యక్రమం భారతదేశం స్వేచ్ఛగా ఉండటానికి తమ ప్రాణాలను అర్పించిన స్వాతంత్ర్య సమరయోధులకు గౌరవం మరియు నివాళులర్పించే మార్గం. ఎర్రకోట వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన కళాకారులచే అద్భుతమైన సాంస్కృతిక ప్రదర్శనలను కలిగి ఉంటాయి. ఈ ప్రదర్శనలన్నీ నృత్యం, సంగీతం మరియు అనేక ఇతర సాంప్రదాయ కళారూపాల ద్వారా భారతీయుల విభిన్న సాంస్కృతిక వారసత్వాన్ని హైలైట్ చేస్తాయి. ఈ ప్రదర్శనలు శక్తివంతమైన మరియు దేశభక్తి వాతావరణాన్ని సృష్టిస్తాయి

రేషన్ డీలర్ల అభ్యర్థులకు ఇంటర్వ్యూల నిర్వహణ..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న రేషన్ డీలర్ల అభ్యర్థికి ఈ మధ్యకాలంలో రాత పరీక్ష నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు బుధవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డీవో రమేష్ రాథోడ్ తో పాటు జిల్లా వెంటనే అధికారి తో కలిసి ప్రత్యేకంగా స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. పారదర్శకంగా ఇంటర్వ్యూలో సెలక్షన్ అయిన అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డీవో రమేష్ రాథోడ్ తో పాటు కామారెడ్డి జిల్లా పశువైద్య అధికారి వారితోపాటు ఆర్డీవో, రెవెన్యూ, ఎంపీడీవో, కార్యాలయం అధికారులు, సిబ్బంది, రేషన్ డీలర్ల అభ్యర్థులు, తదితరులు, పాల్గొన్నారు.

బాన్సువాడలో ఘనంగా తిరంగా ర్యాలీ..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ

బాన్సువాడ దేశభక్తుల ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలోహర్ గర్ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ బాన్సువాడ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా కొనసాగింది. దేశభక్తి డీజే పాటలతో నినాదాలతో ర్యాలీ కొనసాగింది. దేశభక్తులు జాతీయ జెండాను చేత పట్టుకొని ,దేశభక్తి నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ తమ ఇళ్ల పైన కార్యాలయాల పైన జాతీయ పతాకాన్ని తప్పకుండా ఎగరవేసి దేశభక్తిని చాటాలని విజ్ఞప్తి చేశారు. దేశభక్తి డీజే పాటలతో నినాదాలతో బాన్సువాడ పట్టణంలోని ప్రధాన వీధులు మారుమోగాయి. స్వచ్ఛందంగా దేశభక్తులు తిరంగా ర్యాలీలో భారీ సంఖ్యలో హాజరై తమ దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ లోని దేశభక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

డాక్టర్లు సమన్వయంతో పని చేయాలి..

- ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు రోగులకు పరీక్షలూ జరగాలి
- రోగులకు టెస్టులు త్వరగా చేసి, టెస్టుల ఫలితాన్ని త్వరగా అందించాలి
- రోగులకు సీజనల్ వ్యాధుల టెస్టులు త్వరగా చేయడం ద్వారా వ్యాధులను ముందే గుర్తించవచ్చు
- సరిపడ మందులు, టెస్టింగ్ కిట్స్ అందుబాటులో ఉండాలి
- రోగుల సమాచారం పక్కాగా రికార్డు చేయాలి
- బ్లడ్ బ్యాంకులో సేవలు కొనసాగుతున్నాయా
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ఉన్న వైద్యులు నుంచి జిల్లా ఆస్పత్రి లో ఉన్న వైద్యుల వరకు సమన్వయంతో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్-జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

స్థానిక మెదక్ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, జిల్లా వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆస్పత్రిలో రోగుల తో మాట్లాడారు ఎక్కడ నుంచి వచ్చారు? ఎన్ని రోజులు నుంచి హాస్పిటల్ లో ఉంటున్నారు? ఏం జబ్బు వచ్చింది ? ఏం మందులు వాడుతున్నారు? ఇంక ఎన్ని రోజులు వైద్యులు ఉండమంటున్నారు అంటూ ప్రతి రోగి దగ్గరికి వెళ్లి పలకరించారు. వైద్య సేవలు ఎలా అందుతున్నావి, హాస్పిటల్లో ఏదైనా సమస్యగా ఉందా? అంటూ అన్ని వార్డులో ఉన్న రోగులను

వివరాల అడిగి తెలుసుకున్నారు. మెడికల్ స్టోర్ రూమును పరిశీలించి సిబ్బందిని మందుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యాధికారుల సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో వైద్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న రోగుల సమాచారం హాస్పిటల్లో ఉండాలన్నారు. గ్రామం నుంచి వచ్చిన వ్యక్తికి త్వరగా పరీక్షలు చేయడం ద్వారా, పరీక్షల ఫలితాలను త్వరగా అందించడం ద్వారా ఆ గ్రామంలో మరొక వ్యక్తికి ఆ వ్యాధి రాకుండా చర్యలు తీసుకొని వెంటనే అవగాహన కార్యక్రమం తోపాటు వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉండేలా సమన్వయంతో పని చేయాలన్నారు. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఆస్పత్రిలో ల్యాబ్లు 24 గంటలు పని చేయాలన్నారు. త్వరగా రోగులకు ఫలితాలు అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షల ఫలితాలు త్వరగా అందించాలన్నారు. సీజనల్ వ్యాధుల పరీక్షలు ఆలస్యం చేయడం ద్వారా ఆ ప్రాంతంలో వ్యాధి అధికంగా సంక్రమించే ప్రమాదం ఉందన్నారు. పరీక్షల కిట్స్ అన్ని అందుబాటులో ఉండాలని ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డియం హెచ్ ఓ శ్రీరామ్, ఆస్పత్రి సూపరిండెంట్ శివదయాళ్ వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మృత్యుని కుటుంబానికి 5 వేల ఆర్థిక సాయం..

కాంగ్రెస్ సీనియర్ నాయకులు చప్పేట ముత్యంరెడ్డి

టైమ్స్ అఫ్ వార్త-మెదక్ జిల్లా నిజాంపేట్

మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో చెత్రి శ్రీశైలం అకాల మరణం కారణంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చప్పట ముత్యంరెడ్డి ఆర్థిక సహాయం 5000 అంద చేశాడు దీనిలో తాజా మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి మరియు తాజా మాజీ ఉపసర్పంచ్ తుమ్మల రమేష్ బాజా రమేష్ మాజీ సర్పంచ్ సంగీపు నారాయణ బొమ్మన మల్లేశం అక్కపల్లి అబ్బా రెడ్డి బాజ నాగరాజు ఆకుల ఎల్లం నంద్యాల మోహన్ రెడ్డి మాజీ సర్పంచ్ తుమ్మల నాగరాజు బొమన్న స్వామి పెద్ద ఆకుల బాలయ్య బాజా రాజయ్య బొమ్మన శీను ఆకుల రాజు దొంతర పోయిన మురళి కాకిశ్రీను మల్లయ్య బీరయ్య బాలయ్య నర్సింలుఇతరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా చూడాలి..

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి- బైండ్ల లక్ష్మణ్

స్థానిక కౌడిపల్లి,నార్సింగి మండలకేంద్రంలో లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరిసరాలు, మందులు నిల్వ ఉంచే గదిని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవలాన్నారు. డాక్టర్లు అందుబాటులో ఉండాలన్నారు.మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవలాన్నారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండలాన్నారు.అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 15-08-2024

2021 నుంచి దేశ విభజన భయానక స్మారక దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం

- భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి
- అప్పట్లో భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్ అంతా సోదర భావంతో కలిసి ఉండేవారు
- బ్రిటిష్ వాళ్ళ కన్ను పడి విభజించు పాలించు అనే విధంగా బానిసలుగా మార్చారు
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత్, పాకిస్థాన్ విభజన సమయంలో ప్రజల కష్టాలు, పోరాటాలు, త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఆగస్టు 14న దేశ విభజన భయానక స్మారక దినాన్ని 2021 నుంచి జరుపుకుంటున్నామని భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక నగర్ లో గల మున్నూరు కాపు కళ్యాణ మండపంలో నిర్వహించిన దేశ విభజన భయానక స్మారక దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేష్ పటేల్ కులచారి అధ్యక్షతన వినాయక కల్యాణ మండపంలో జరిగింది. ఆనాడు స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న ఫ్రీడమ్ ఫైటర్స్ కుటుంబ సభ్యులు ఉమా మహేష్ సిర్పుర్కర్, మంగేష్ కుమార్ సిర్పుర్కర్ ను ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు అఖండ భారతదేశం అంటే పాకిస్తాన్, బంగ్లాదేశ్ ప్రజలంతా ఆనాడు హిందూ, ముస్లింలు అన్నదమ్ములలా కలిసి ఉండేవారని అనేక సంపద కలిగిన భారతదేశం పై బ్రిటిష్ వాడి కన్ను పడి వ్యాపారాల కోసం మన భారతదేశనికి వచ్చిన బ్రిటిషోడు మనల్ని విభజించి పాలించి బానిసలుగా మార్చారని ఉన్నారు. భారతమాత దాస్య సంకెళ్లు తెంచడానికి ఎందరో వీరులు తమ ప్రాణాలను ఈ దేశానికి అర్పించారని, మనుషులు ఎందరో పుడతారు కానీ చరిత్రలో కొందరే నిలుస్తారు అన్నట్లు భారతదేశానికి స్వేచ్ఛ వాయువు అందించడానికి, పరాయోని పాలను అంతమొందించడానికి భగత్ సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీ భాయ్ లాంటి వీరులు, వీర వనితల త్యాగఫలమే నేడు మనం స్వతంత్రాంగ స్వేచ్ఛ వాయువు పిలుస్తున్నాం అని చెప్పారు. 1947 ఆగస్టు 15న స్వతంత్రం ప్రకటన అఖండ భారత దేశంలో ప్రజలందరూ సంతోషిస్తున్న కొందరు రాజకీయ నాయకులు, మహ్మద్ అలీ జిన్నాకు బయపడి మన అఖండ భారతన్ని మత ప్రాతిపదికన రెండు ముక్కలుగా విడగొట్టారని ముస్లింలకు ప్రతేక దేశం కావాలంటూ జిన్నా నెహ్రూ, గాంధీల పైన ఒత్తిడి పెంచి విభజన సమయంలో పాకిస్థాన్ లో ఉన్న హిందువుల గురించి ఆలోచించకుండా తీసుకున్న నిర్ణయానికి పాకిస్థాన్ లో ఉన్న హిందువుల పైన జరిగిన మరణాహోమానికి కట్టుబాట్లతో లక్షల మంది శరణర్థులుగా తమ ఆస్తులను వదిలి రావాల్సి వచ్చిందని, మత ఘర్షణాలు కారణంగా ఎందరో హిందువులు ప్రాణాలు కోల్పోయారనీ ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతో మందిపై అఘాత్యాలు జరిగి ఆనాధలుగా మారిన పిల్లలు ఎందరో ఉన్నారని, అప్పటి కాంగ్రెస్ నాయకులు గాంధీ, నెహ్రూ లాంటి వారు మహ్మద్ జిన్నా స్వార్థ రాజకీయాలకు అఖండ భారతన్ని ముక్కలు చేసారని, ఆ మహానుభావుల పుణ్యమే నేడు ఆ దేశాల్లో మన హిందువుల పై జరుగుతున్నా మరణకాండ నేటికీ చల్లారడం లేదన్నారు. ఉదాహరణకు బంగ్లా దేశంలో హిందువుల పైన జరుగుతున్నా మరణకాండే నిదర్శనం అని అన్నారు. సెక్యూలర్ పేరుతో మన దేశంలో ఉన్న సో కాల్డ్ వారికీ ఇంతటి దారుణాలు జరుగుతున్నా కళ్ళకు కనపడటం లేదని ఏద్దేవా చేసారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షు లక్ష్మి నారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతంకర్ లక్ష్మి నారాయణ, అసంబ్లీ కోకన్వీనర్ నారాయణ యాదవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్రం కోసం అనేక మంది ప్రాణ త్యాగాలు చేశారు

పల్లె గంగారెడ్డి బిజెపి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్-జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన బిజెపి పార్టీ మీడియా సమావేశంలో బిజెపి నాయకులు మాట్లాడుతూ స్వతంత్రం కోసం అనేక మంది పోరాటాలు చేస్తూ ప్రాణత్యాగాలు చేయడం జరిగిందన్నారు. వారి త్యాగం మూలంగానే ఇప్పుడు స్వతంత్ర భారతంలో మనం జీవిస్తున్నాం. స్వతంత్రం రాకముందు ఈ దేశం ఒకటిగానే ఉంటుందని భావిస్తే స్వతంత్రం వచ్చిన ఒకరోజు ముందే పాకిస్తాన్ భారతదేశం నుండి విడిపోవడం ప్రత్యేక దేశంగా ఏర్పాటు అయ్యేందుకు అప్పటి నెహ్రూ, గాంధీ దాన్ని అంగీకరించడం జరిగిందన్నారు. ఈ దేశ విభజన లో ప్రాణాలు కోల్పోయిన వారిని గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి పదవి వ్యామోహమే అని, పదవి కోసమే దేశాన్ని ధర్మాన్ని, సంస్కృతి, సాంప్రదాయాన్ని మనుషుల్ని ఇంతవరకైనా తీసుకువెళ్లే చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, బీజేవైఎం జిల్లా ఇన్చార్జ్ సంతోష్ , వీణ, ఎం ఎల్ ఎన్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్, నాయకులు రాములు, సుభాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

స్థానిక మెదక్ పోలీసు పరేడ్ గ్రౌండ్స్ లో గురువారం ఉదయం 9:00 గంటలకు 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా ప్రజలు,మీడియా ప్రతినిధులు,రాజకీయ నాయకులు,మహిళలు,యువకులు,యువజన సంఘం నాయకులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ఆర్టీసీ చర్యలు..

రీజనల్ మేనేజర్ హెస్తారు ప్రభులత

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

రాఖి పౌర్ణమి సందర్భంగా ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆర్టీసీ సన్నద్ధమవుతుంది. రద్దీని దృష్టిలో పెట్టుకొని మెదక్ రీజియన్ నుంచి ఈ నెల తేది :- 16-08-2024 నుండి 21-08-2024 మధ్య ఆరు రోజుల పాటు అదనపు బస్సులు నడపాలని నిర్ణయించింది. మంగళవారం రీజినల్ మేనేజర్ యం .ఎస్తరు ప్రభులత గారు డిపోల మేనేజర్ లతో సమీక్ష నిర్వహించి, దిశానిర్దేశం చేశారు .ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడటానికి ఆయా బస్టాండ్ లలో ఎప్పటికప్పుడు రద్దీని పర్యవేక్షిస్తూ ఆయా రూట్లలో బస్సులు నడపనున్నారు. ఈక్రింద తెలిపిన తేదిలలో అదనపు బస్సులు నడుపబడును.

సికింద్రాబాద్ నుంచి గోవాకు నేరుగా రైలు

తెలుగు రాష్ట్రాల నుంచి గోవా వెళ్లాలనుకునే పర్యాటకులకు రైల్వేశాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. మరోవారం రోజుల్లో సికింద్రాబాద్ నుంచి వాస్కోడగామాకు (గోవా) నేరుగా కొత్త ఎక్స్‌ప్రెస్ రైలును అందుబాటులోకి తీసుకురానుంది. కాగా ఈ ట్రైన్ వారానికి రెండుసార్లు మాత్రమే ప్రయాణించనుంది. వీటి టిక్కెట్ ధరలను అధికారులు త్వరలో వెల్లడించనున్నారు. ప్రముఖ పర్యాటక ప్రాంతం గోవాకు వెళ్లాలనుకునే తెలుగువారికి దక్షిణ మధ్య రైల్వే తీపి కబురందించింది. హైదరాబాద్ నుంచి నేరుగా గోవాకు వెళ్లేలా సికింద్రాబాద్ - వాస్కోడిగామా రైలు సర్వీసును వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకురానుంది. ఇప్పటివరకు సికింద్రాబాద్ స్టేషన్ నుంచి వీక్లీ సర్వీసు, కాచిగూడ నుంచి నాలుగు బోగీల(జనరల్, ఏసీ, స్లీపర్ కోచ్) సర్వీసు గుంతకల్ వద్ద గోవా రైలుతో అనుసంధానమై వెళ్లేవి.సికింద్రాబాద్ - గోవా మధ్య రైళ్లన్నీ 100 ఆక్యుపెన్సీతో వెళ్లడం, చాలా మంది ప్రయాణికులు సీట్లు దొరక్క ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మార్చిలో లేఖ రాశారు. ఎలక్షన్ నోటిఫికేషన్ ప్రకటన, ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో రైల్వేశాఖ ఈ ప్రతిపాదనను పక్కన పెట్టింది. మళ్లీ కేంద్రంలో మూడోసారి మోదీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ ప్రాజెక్టు విషయాన్ని ఇటీవల రైల్వేశాఖ మంత్రిని కలిసిన సందర్భంగా కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. దీనిపై అశ్విని వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు.

విద్యుత్ కాంతులతో వెలిగిపోతున్న మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

78వ సంవత్సర స్వతంత్ర దినోత్సవం సందర్భంగా మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని విద్యుత్ కాంతులతో మెరిసే విధంగా అంగరంగ వైభవంగా తీర్చి దిద్దారు రేపు జరగబోయే 78వ స్వతంత్ర దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ కే కేశవరావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, విశిష్టాధితులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రతిపక్ష నాయకులు తెలంగాణ రాష్ట్ర శాసనసభ మరియు శాసనసభ సభ్యులు గజ్వేల్ శ్రీమతి కొండ సురేఖ, రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ ధర్మాదాయ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, శీలారపు దామోదర రాజనర్సింహ, వైద్య ఆరోగ్యం కుటుంబ సంక్షేమం మరియు శాస్త్ర సాంకేతిక శాఖ మృత్యులు గౌరవ అతిథులు యం.రఘునందన్ రావు లోక్సభ సభ్యులు మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం సురేష్ కుమార్ సెట్కార్, లోక్సభ సభ్యులు జైరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం శేరి సుభాష్ రెడ్డి శాసనం మండల సభ్యులు, జీవన్ రెడ్డి, శాసనమండలి సభ్యులు, ఒంటేరు యాదవ రెడ్డి, శాసనమండలి సభ్యులు, మైనంపల్లి రోహిత్ రావు, శాసనసభ్యుల మెదక్, సునీత లక్ష్మారెడ్డి శాసనసభ్యురాలు నర్సాపూర్, పటోళ్ల సంజీవరెడ్డి, శాసనసభ్యులు నారాయణఖేడ్ కొత్త ప్రభాకర్ రెడ్డి, వాసన సభ్యుల దుబ్బాక, చైర్మన్మెదక్ మున్సిపాలిటీ, మల్లికార్జున్ గౌడ్ వైస్ చైర్మన్ మెదక్ మున్సిపాలిటీ తదితరులకూ హాజరవుతారని ప్రముఖులు తెలియజేశారు

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే కృష్ణారావు

400 మీటర్లతో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరణ

స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కృష్ణా రావు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్లు ముద్దం నరసింహ యాదవ్.. ఆవుల రవీందర్ రెడ్డి ఓల్డ్ బోయిన్పల్లి లోని 400 మీటర్లతో త్రివర్ణ పతాకాన్ని ఓల్డ్ బోయిన్పల్లి అస్మత్ పేట అంబేద్కర్ విగ్రహం నుండి బోయిన్పల్లి

వార్డు ఆఫీసు వరకు స్థానిక ప్రజలతో మమేకమై జాతీయ జెండాను చేతపట్టుకుని స్కూల్ చిన్నారులు లతో ఊరేగిస్తూ ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఇర్ఫాన్, కర్రే జంగయ్య, ఇజాజ్, హరినాథ్, మక్కల నరసింగ్ రావు, నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు...

సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉన్నాం..

జిల్లాలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, చికెన్ గున్యా ప్రబలకుండా

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నాం

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి జిల్లాల కలెక్టర్లతో ఆరోగ్యం - సీజనల్ వ్యాధులు- సంసిద్ధత, హాస్టల్స్ , రెసిడెన్షియల్ స్కూల్స్ పరిస్థితులు,స్వచ్ఛదనం - పచ్చదనం పురోగతి లపై వీడియో కాన్ఫరెన్స్ సమావేశ నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఆయా శాఖల అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్వచ్ఛదానం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తించిన జిల్లాల కలెక్టర్లు, అధికారులను ఆమె అభినందించారు.జిల్లాలో సీజన్ వ్యాధుల పట్ల జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో పారిశుధ్యం ముఖ్యమని, కిచెన్, టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉండాలని, నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, డెంగీ, మలేరియా, అతిసారా వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పీహెచ్‌సీ డాక్టర్లు, ఆశా, ఎఎన్ఎం, సిబ్బంది క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో ఉండాలన్నారు. జిల్లాల కలెక్టర్లు ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులను తనిఖీ చేసి వసతులను మెరుగుపరచాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వర్తించామని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులు, స్కూళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను అదనపు కలెక్టర్ తో కలిసి రోజు పర్యవేక్షణ చేస్తున్నామని, విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించేందుకు తగిన ఆదేశాలు జారీ చేశామన్నారు.జిల్లాలో స్వచ్ఛదనం పచ్చదనం ద్వారా మొక్కలు పెంపకంతో పాటు ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ ప్రభుత్వ ఆదేశాలు, సూచించిన విధంగా జిల్లాలో అన్ని రకాల చర్యలు తీసుకుంటామని వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్ రాహుల్ రాజ్. తెలిపారు పేద విద్యార్థుల కోసం ఏర్పాటైన రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో, అధికారులు పూర్తిగా ద్రుష్టి సారించాము,విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా అధికారులతో రోజు సమీక్షణమని అన్నారు.విద్యశాఖ అధికారులు గురుకుల హాస్టళ్లను బాధ్యతగా సందర్శించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించామన్నారు. అన్ని గురుకులాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు స్థానిక నిధులతో ప్లాంటేషన్ పనులను పూర్తిచేయాలని ఆదేశించినట్లు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, కి జిల్లా కలెక్టర్ వివరించినారు. హాస్టల్ ,గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్య,భోజనం అందించాలి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో హాస్టల్,గురుకుల అధికారులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి జిల్లా స్థాయి అధికారి హాస్టల్, పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలను విధిగా తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పాఠశాలలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని ముఖ్యంగా దోమలు రాకుండా జాగ్రత్తలు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలకు రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కలిగించే బియ్యాన్ని నాణ్యత ప్రమాణాలు పెంచి నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేసేలా సివిల్ సప్లై అధికారులకు ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులను తనిఖీ చేసి సీజన్లో వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ మెరుగైన చికిత్సను అందించేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు.. అంటూ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా లాంటివి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. గురుకుల పాఠశాలలో కళాశాలలో సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించాలన్నారు.. సీజనల్ వ్యాధుల పరీక్షల ఫలితాలు త్వరగా అ ం దించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,జడ్పీ సీఈవో ఎ ల్లయ్య, డిఇవో రాధా కిషన్,డి పి వో యాదయ్య,గురుకుల,హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 15-08-2024

రెడ్ క్రాస్ సొసైటీ నూతన గవర్నర్ సమావేశంలో జిల్లా ప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర రెడ్ క్రాస్ సొసైటీ సమావేశం రాజ్ భవన్ లో నూతన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మతో రాష్ట్ర పాలకమండలి, జిల్లా చైర్మన్ ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా ఐఏఎస్ రిటైర్డ్ గవర్నర్ సెక్రెటరీ బుర్ర వెంకటేశ్వర్లు భవాని శంకర్ సంయుక్త కార్యదర్శి ఓ ఎస్ రెడ్డి కోశాధికారి, మన జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తోట రాజశేఖర్, వివిధ జిల్లాల చైర్మన్లు, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సభ్యులను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ రెడ్ క్రాస్ ఒక వానవియ్య మైన సంస్థ తెలంగాణ రెడ్ క్రాస్ కుటుంబంలో నేను కూడా ఒక సభ్యుని మనమందరం కలిసి తెలంగాణ రెడ్ క్రాస్ ని బలోపేతం చేసి మానవ సంబంధిత కార్యక్రమాలను చేపడదామని చెప్పారు. అదేవిధంగా మనం అంతా కలిసి డ్రగ్స్ పై పోరాడాల్సిన అవసరం ఉందని, యువతను, విద్యార్థులను అప్రమత్తం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పత్రులను విడుదల చేశారు.

అఖిలభారత ఉద్యోగ సమాఖ్య అత్యవసర సమావేశంలో జిల్లా టీఎన్జీవోస్ నాయకులు

హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో పాల్గొన్న అధ్యక్ష కార్యదర్శులు అలుక కిషన్, శేఖర్

కేంద్ర సంఘం అధ్యక్షుడు మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో పలు తీర్మానాలు

ఉద్యోగుల హక్కుల సాధన కోసం ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాద్ నాంపల్లి క్వాలిటీ ఇన్ రెసిడెన్సి హోటల్ ఇమేజెస్ కాన్ఫరెన్స్ హాల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అఖిలభారత ఉద్యోగ సమాఖ్య అత్యవసర జాతీయ కార్యవర్గ సమావేశంలో నిజామాబాద్ జిల్లా టీఎన్జీవో అధ్యక్ష కార్యదర్శులు అలుక కిషన్, నేతికుంట శేఖర్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షుడు సుభాష్ లంబాజీ, జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీకుమార్ అధ్యక్షతన జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. జాతీయ కార్యవర్గ సమావేశానికి టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షుడు మారం జగదీశ్వర్, టీఎన్జీవో ప్రధాన కార్యదర్శి ఎస్. ఎం. హుసేని (ముజీబ్), టీఎన్జీవో నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అలుక కిషన్, నేతికుంట శేఖర్ పాల్గొన్నారు. ఈ జాతీయ కార్యవర్గ సమావేశంలో పలు అంశాలపై ఏకవాక్య తీర్మానం చేశారు. ఇందులో భాగంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని (సిపిఎస్) బేషరతుగా రద్దుచేసి ఓల్డ్ పెన్షన్ (ఓ పి ఎస్) విధానాన్ని, రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా అతి త్వరలో రద్దుచేసి రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ తదితర రాష్ట్రాల మాదిరిగా ఈ ఓ పి ఎస్ విధానాన్ని వెంట ప్రవేశపెట్టలని డిమాండ్ చేస్తూ అప్పటి వరకు దశల వారిగా ఉద్యమించాలని తీర్మానించారు. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రభుత్వ ఉద్యోగులు నాణ్యమైన వైద్యం పొందుట కోసం చందాతో కూడిన హెల్త్ స్కీమ్ (ఈ హెచ్ ఎస్) ను ప్రవేశ పెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయి గల 4 కరువు భత్యంలు, పి ఆర్ సి, గత 2 సంవత్సరాలుగా పెండింగ్ బిల్లుల క్లియరెన్స్ చేయాలని, జీతభత్యాల పెంపునకు అనుగుణంగా వెంటనే ఐటీ సీలింగ్ ను 10 లక్షలకు పెంచాలని, బంగ్లాదేశ్ మరణ ఖా%శీ%డనను ఖండిస్తూ అక్కడి అమాయక ప్రజలకు నైతిక మద్దతును ప్రకటిస్తూ, ఇతర రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు హక్కుల సాధన కొరకై చేస్తున్న ఉద్యమలను సమర్థిస్తూ, మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. పైన తెలిపిన తీర్మానాలతో మరిన్ని ఉద్యోగ సంక్షేమ కార్యక్రమాలపై 2 రోజులుగా సుదీర్ఘంగా చర్చించిన అనంతరం ముక్తకంఠంతో పై అన్ని అంశాలపై ఏక వాక్య తీర్మానం చేసి ఉద్యోగుల హక్కుల సాధనకు దశలవారీగా అతిత్వరలో ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తామనీ టీఎన్జీవో కేంద్ర సంఘ అధ్యక్షుడు మారం జగదీశ్వర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవో కేంద్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉమా కిరణ్, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్ నగర బంద్ విజయవంతం.. ఇందూర్ ఐక్యవేదిక

హిందువులంతా ఏకం కాకపోతే భారతదేశం మరో బంగ్లాదేశ్ గా మారుతుంది

నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన ఇందూర్ నగర బంద్ విజయవంతం అయ్యింది. కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతు బంగ్లాదేశ్ కాకుండా ప్రపంచ వ్యాప్తంగా హిందువుల పైన అనేక దాడులు జరుగుతున్నా ఈ దేశంలో సెక్యూలర్ అని చెప్పుకునే జాతీయ, ప్రాంతీయ పార్టీలు స్పందించకపోవడం దురదుష్టకరం అన్నారు. కేవలం హిందువులను ఓటు బ్యాంకుగా వాడుకునే మమతా బెనర్జీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వార్థ రాజకీయాల కోసం బంగ్లాదేశ్ అక్రమచొరబాట్లకు కారకులై ఈ దేశ విచ్ఛిన్నన్ని కోరుకుంటున్నారని అన్నారు. మన తెలంగాణలో కాంగ్రెస్ నాయకులు సి ఏ ఏ, ఎన్ ఆర్ సి కి వ్యతిరేకం అని 370 ఆర్టికల్ మళ్లి అమలు చేస్తాం అనడం చూస్తేనే ఈ దేశం మీద కాంగ్రెసోళ్ళకీ ఎంత ప్రేమ ఉందొ అర్థం అవుతుందని అన్నారు. జమైతే ఇస్లామిక్ ఓ నిషేధిత సంస్థ వికారాబాద్ లో జరిగిన కార్యకలాపాలకు దాదాపు మూడు కోట్లు ఇవ్వడం ఏంటి అని ప్రశ్నించారు. చైనా, పాకిస్తాన్ కి తొత్తులుగా మారి ఈ దేశాన్ని విచ్ఛిన్నం చేస్తాం అంటే ఊరుకోమని హెచ్చరించారు. హిందువుల పైన, హిందూ దేవాలయాల పైన జరుగుతున్నా దాడులను తీవ్రంగా ఖండించారు. హిందువులు అంత ఏకం కాకపోతే, హిందువులలో చైతన్యం రాకపోతే మన భారతదేశం కూడా మరో బంగ్లాదేశ్ గా మారుతుందని పేర్కొన్నారు. బాంగ్లాదేశ్ లో హిందూ ఆడబిడ్డలపైన, హిందూ దేవాలయాలపైన జరుగుతున్నా మారసకాండకు నిరసనగా ఇందూర్ ఐక్యవేదిక బంద్ పిలుపుమేరకు నగరంలో శాంతియుతంగా విద్యసంస్థలు వార్తక వ్యాపార సంఘాల వారు అందరు స్వచ్ఛందంగా బంద్ కు సహకరించడం జరిగిందని అందరికి ప్రతేక ధన్యవాదములు తెలిపారు. పోలీసులు ఉదయం నుంచి శాంతియుతంగా జరుగుతున్న బంద్ వాతావరనాన్ని అక్రమ అరెస్ట్ లతో కార్యకర్తలను ఇబ్బంది పెట్టడంపై మండిపడ్డారు. అరెస్టు చేసిన వారిని బేషరతుగా విడుదల చేయాలనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ హిందూ సంఘ్ పెద్దలు, నాయకులు, వివిధ హిందూ సంఘ్ పెద్దలు, నాయకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బంగ్లాదేశ్లో మైనార్టీ హిందువుల పై దాడులను నిరసిస్తూ న్యాయవాదులు విధుల బహిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బంగ్లాదేశ్లో మైనార్టీ హిందూ పై జరుగుతున్న హత్యలను ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ ఆఫ్ ఫెడరేషన్ బార్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం నిజామాబాద్ బార్ అసోసియేషనన్ మల్లెపూలు జగన్మోహన్ గౌడ్ అధ్యక్షతన అత్యవసర సమావేశమై బంగ్లాదేశ్ లో మైనార్టీ హిందువులపై హత్య దాడులను ఖండిస్తూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అనంతరం జిల్లా కోర్ట్ ప్రధాన గేటు ఎదుట నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్లో మైనార్టీ హిందుల హత్యలు, దాడులు, ఆస్తులు ధ్వంసం చేయడానికి బార్ అసోసియేషన్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అరాచకాలపై అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాలు రాజకీయ పార్టీలు స్పందించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. రిజర్వేషన్ ఉద్యమంగా ప్రారంభమై మతోన్మాద తీవ్రవాదులు బంగ్లాదేశ్లో ప్రజాస్వామ్యాన్ని విగాతఎం కల్పిస్తూ హిందువులపై పథకం ప్రకారం దాడులు చేయడం ఐక్యరాజ్యసమితి భారత ప్రభుత్వం చెరువు తీసుకొని అక్కడి ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు. నిరాశ్రయులైన హిందువులకు భారత ప్రభుత్వం ఆశ్రయం కల్పించి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యుడు మంథని రాజేందర్ రెడ్డి, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వసంత్ రావు, సంయుక్త కార్యదర్శి దంపల్ సురేష్, లైబ్రరీ కార్యదర్శి పిల్లి శ్రీకాంత్, న్యాయవాదులు పడిగల వెంకటేశ్వర్, యెర్రం విఘ్నేష్, తుల గంగాధర్, మానిక్ రాజ్, బిట్ల రవి, విశ్వక్, సేవ్, మధు, అరెటి నారాయణ, దేవదాస్, పుణ్యారాజ్, బాలాజీ, ఆశ నారాయణ, రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్వీపింగ్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రైల్వే శానిటేషన్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్, బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. మేడ్చల్, మెదక్, నిజామాబాద్, బోధన్ రైల్వే స్టేషన్ ల పరిధిలో నడిచే రాయలసీమ, నాందేడ్, పూనే, పండరి పుర్ ప్యాసింజర్, ఎక్స్ప్రెస్ రైళ్లలో స్వీపింగ్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిజామాబాద్ లోగల సంబంధిత సీనియర్ సెక్షన్ ఇంజనీరింగ్ కార్యాలయం వద్ద బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, రైల్వే శానిటేషన్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు మోసిన్, రాజు, రాజమణి, విజయ, గౌస్ తోపాటు నిజామాబాద్, భోధన్, మెదక్, మేడ్చల్ కు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

సి ఎస్ ఐ గ్రేవ్ యార్డ్ స్థలాన్ని కాపాడండి

చర్చ్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని దాస్ నగర్ సమీపంలో గల ఈఎస్ఐ చర్చ్ గ్రేవ్ యార్డ్ కు సంబంధించిన స్థలాన్ని కాపాడాలని కోరుతూ చర్చ్ పాస్టరేట్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చర్చ్ ఫాదర్ రెవరెండ్ జార్జ్ మాట్లాడుతూ సిఎస్ఐ చర్చ్ కి సంబంధించిన సమాధుల స్థలాన్ని అక్కడి ప్రాంతానికి చెందిన పలువురు కబ్జాకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆ స్థలాన్ని చదును చేస్తూ శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. సిఎస్ఐ చర్చ్ కి చెందిన సంఘ సభ్యుల ఈ స్థలాన్ని గుర్తు తెలియని వారి కబ్జాల నుంచి కాపాడాలని కోరారు. ఈ విషయాన్ని కలెక్టర్ కు వివరించగా సానుకూలంగా స్పందిస్తూ ఆర్డిఓకు సిఫార్సు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయక గురువు రెవరెండ్ ప్రకాష్, సెక్రెటరీ దాసరి సుధీర్ ప్రకాష్ రావు, లేవి జయప్రసాద్, బుడ్డా వినోద్ ప్రశాంత్ కుమార్, సంజు జార్జ్, బల్వూరి చాల్స్ విలియం లక్, సానం ప్రసన్న కుమార్ బాబ్జి, మైఖేల్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 28కి వాయిదా పడ్డ

మున్సిపల్ వర్కర్స్ చర్చలు

బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్

ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండి వెంకట్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ. 19,500 అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 17 నుంచి జరగాల్సిన మున్సిపల్ వర్కర్స్ సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు బహుజన మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు దండి వెంకట్ తెలిపారు. ఈ సందర్భంగా లేబర్ కమిషనర్ సమక్షంలో బిఎల్ టీయూ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులతో జరిగిన చర్చల్లో ఆగస్టు 28 వరకు సమ్మె వాయిదా వేయాలని మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, లేబర్ కమిషనర్ విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకొని ఆగస్టు 28 వరకు తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయ్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, వాటర్ సప్లయ్ యూనియన్ నాయకులు ఎ. హరిష్, కె. రాహుల్, ఆర్. మురళి గోపాల్, ఆర్. రాజేశ్వర్, కె. రతన్, హైమద్ పాషా, బాబు, ఎన్, వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

సిర్పూర్ ఉపాధ్యాయుల ఔదార్యం.. ఆదర్శనీయం

ఉపాధ్యాయుల ఔదార్యం పట్ల పలువురి హర్షం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ విద్యావిభాగం

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం సుమారు యాభైవేలు వెచ్చించి వైట్ యూనిఫాం, షూస్, సాక్సు, ఐడి కార్డులు, బెల్టులు, ఆడపిల్లకు రిబ్బనులు అందించిన ఉపాధ్యాయుల ఔదార్యం గొప్పదని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయ పడ్డారు. పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో బుధవారం వైట్ యూనిఫాం, షూల పంపిణీ కార్యక్రమం జరిగింది. సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులలో క్రమశిక్షణ, చదువుపట్ల శ్రద్ధను పెంచేలా, మంచి అలవాట్లను ప్రోత్సహించేలా, తనతో పాటు ఉపాధ్యాయులు వారి స్వంత జీతము నుంచి కొంత సొమ్మును విద్యార్థుల కోసం కేటాయించి ఈ మంచి పనికి పూనుకోవడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వియోగం చేసుకొని, చదువుల్లో రాణించాలన్నారు. సభలో విద్యార్థుల తలిదండ్రులు సంజీవ్, రాణి, గంగమణి, కవిత, లక్ష్మి తదితలు మాట్లాడుతూ తమ పిల్లల పట్ల ఇంత శ్రద్ధ చూపుతూ, మంచి చదువులతో పాటు, ఆటలు, పాటలు, నాటికలు, కంప్యూటరు విద్యను అందిస్తూ ఇప్పుడు ఇలా వైట్ యూనిఫాం, షూలు అందించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శపాఠశాల సభ్యులు సుద్దపల్లి విజయ, ఎస్ ఎం సి మాజీ చైర్మన్ అనూరాధ, ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, గాయత్రి, అక్బర్ బాషా, వందన, డాక్టర్ హజారే శ్రీనివాస్, డాక్టర్ కాసర్ల నరేశ్ రావు, లలిత, విద్యార్థులు పాల్గొన్నారు

పంద్రాగస్టు వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్నస్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ చైర్మన్ అనిల్ ఈరవత్రి ముఖ్య అతిథిగా విచ్చేసి, గురువారం ఉదయం 10 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. పంద్రాగస్టు వేడుకకు ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులు విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఇదివరకే నిర్వహించిన సమీక్షలో అధికారులకు బాధ్యతలు పురమాయించారు. వేదిక, ఎగ్జిబిషన్ స్టాల్స్, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏర్పాట్ల గురించి పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో ఐ.డీ.ఓ.సీలో సమావేశం నిర్వహించి కీలక సూచనలు చేశారు. ఈ మేరకు సంభందిత అధికారులు పోలీస్ పరేడ్ మైదానంలో విస్తృత ఏర్పాట్లు చేశారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 15-08-2024

సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీ చర్యలు

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

వర్షాకాలంలో ప్రబలే సీజన్ వ్యాధులను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతి కుమారి సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, వ్యాధులు ప్రబలకముందే క్షేత్రస్థాయిలో అన్ని చోట్ల ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని హితవు పలికారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలు, పచ్చదనం – పరిశుభ్రత అంశాలపై సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి సీ.ఎస్ బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఆయా జిల్లాల వారీగా మలేరియా, డెంగ్యూ, చికన్ గున్యా, విషజ్వరాల పరిస్థితి గురించి ఆరా తీశారు. రాష్ట్రంలో ఈ సీజన్లో ఇప్పటివరకు 3698 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని తెలుపుతూ, ఒకింత వేగంగా విస్తరిస్తున్న13 జిల్లాలలో ఈ వ్యాధిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పని చేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ, అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఓపెన్ ప్లాట్లు, జనావాసాల మధ్య ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్ బాల్స్ వేయాలని, గంబూషియా చేప పిల్లలను వదలాలని, పిచికారీ మందు వేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయించాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు తెప్పించుకుని నిశిత పర్యవేక్షణ జరపాలని అన్నారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. జిల్లా, రెవెన్యూ డివిజన్, పీ.హెచ్.సీ ల స్థాయిలో రాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయాలని, ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలితే ఈ బృందాలు తక్షణమే స్పందించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని నివాస గృహాలు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో డ్రై డే చేపట్టి, నిలువ నీటినంతటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి ఇంటిని ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు సందర్శించాలని, ఇంటి లోపల, పరిసరాలలో నిలువ నీరు, చెత్త చెదారం లేకుండా చూసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు శుచి, శుభ్రతతో కూడిన భోజనం అందిస్తూ, ప్రతి ఒక్కరు చేతులు శుభ్రంగా కడుక్కునేలా వారికి జాగ్రత్తలు సూచించాలని, విద్యార్థులు ఆరోగ్యాల పట్ల అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయి సిబ్బంది పర్యవేక్షణ తప్పనిసరి ఉండేలా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో పాటు ప్రైవేట్ ఆసుపత్రులలో నమోదయ్యే సీజనల్ కేసుల వివరాలను కూడా సేకరించాలని ఆదేశించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ ను సందర్శించి, నిబంధనలకు అనుగుణంగానే నిర్వహిస్తున్నారా..? అన్నది పరిశీలించాలన్నారు. అవసరం లేకపోయినా టెస్టుల పేరుతో ప్రజలను ఆర్థికంగా నష్టపరుస్తూ, డెంగ్యూ వంటి వ్యాధుల పేరిట అనవసర భయాందోళనలకు గురిచేసే ప్రైవేట్ ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని సూచించారు. నిబంధనలకు అనుగుణంగానే ఫీజులు వసూలు చేసేలా పర్యవేక్షణ జరపాలని, ప్రతి ఆసుపత్రిలో తప్పనిసరిగా ఫీజుల వివరాలతో కూడిన బోర్డులు ఉండేలా చూడాలన్నారు. కాగా, ఈ నెల 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం ఎంతో సత్ఫలితాలు అందించిందని సీ.ఎస్ శాంతి కుమారి అన్నారు. దీనిని నిరంతరం కొనసాగిస్తూ, పల్లెలు, పట్టణాలలో పారిశుధ్య వ్యవస్థను మరింతగా మెరుగుపర్చేలా, పచ్చదనాన్ని పెంపొందించేలా చొరవ చూపాలని అన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా పర్యవేక్షించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్ అంకిత్, నగర పాలక సంస్థ కమిషనర్ ఎం. మకరంద్, జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తి తరుణ్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అధికారులు

ఎడపల్లి అధికారుల పనితీరుపై ప్రజల ఆగ్రహం...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలంలో తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది పనితీరు ఇష్టారాజ్యంగా మారింది. సమయపాలన పాటించకుండా తమ చిత్తాను సారంగా విధులకు వస్తున్నారు.దీనితో కార్యాలయాల్లో జవాబుదారీ తనం లేకపోవడంతో గ్రామాల నుండి వచ్చే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. బాధ్యతతో వ్యవహరించాల్సిన మండల స్థాయి అధికారులు ఇదంతా తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీనికి తోడు స్థానిక సంస్థలు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో వీరి పనితీరును అడిగే వారే లేకుండా అయ్యారు. అధికారుల తీరుతో చిన్న పనికి రోజుల తరబడి తహసీల్దార్ మండల పరిషత్ కార్యాలయాలకు తిరగాల్సి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సమయపాలన,అధికారులు, సిబ్బంది జాబుదారితనంపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఇవన్నీ తమకేమీ పట్టనట్లుగా అధికారుల తీరు స్పష్టం చేస్తోంది. మండల కార్యాలయంలో పనిచేసే తహసీల్దార్ ఎంపీడీవోలు, ఎంపీఓ, ఉపతహసీల్దార్ లో తమ విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వీరి కారణంగా కొందరు సిబ్బంది సైతం వేలపాల లేకుండా విధులకు వస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉపాధి హామీ, ఐకెపి, ఐసిడిఎస్, ఆర్డబ్ల్యూఎస్, అధికారుల సైతం మండల పరిషత్ కార్యాలయంలో తమ రోజువారి పర్యటన వివరాలు నమోదు చేసే గ్రామాలకు వెళ్లాల్సి ఉండగా ఇవేమీ ప్రస్తుతం అమలు కావడం లేదు.రోజుల తరబడి కార్యాలయాలకు రాకుండా అడిగే వారు లేకపోవడంతో మండలంలో పాలన తీసికట్టుగా మారింది. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పలుమార్లు అధికారులకు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ వారి పనితీరులో ఏమాత్రం మార్పు కనపడడం లేదు. అధికారుల్లో జవాబుదారితనం పెంచి ప్రజల సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

పేద విద్యార్థులను కెనరా బ్యాంక్ ఆదుకోవడం అభినందనీయం

జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గా ప్రసాద్

ఎస్సీ, ఎస్టీ పేద విద్యార్థులకు స్కాలర్ షిప్స్ పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బ్యాంకుల ద్వారా వినియోగదారులకు సేవలు అందించడమే కాకుండా ఎస్సీ,ఎస్టీ పేద విద్యార్థులను ఆర్థికంగా ఆదుకుని వారి ఉన్నత చదువులకు దోహదపడడం గొప్ప విషయమని జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. వి. దుర్గాప్రసాద్ అన్నారు. స్థానిక సరస్వతినగర్ లోని కెనరా బ్యాంక్ రీజనల్ ఆఫీస్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటుచేసిన స్కాలర్ షిప్ ల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ముందుగా ఆయన కెనరా బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎస్సి, ఎస్టి పేద మెరిట్ విద్యార్థులకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి స్కాలర్షిప్స్ ను జిల్లా విద్యా శాఖాధికారి చేతుల మీదుగా అందజేశారు. 5వ తరగతి నుంచి 7వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు, 8 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని వ్యక్తి గత ఖాతాలు తెరిపించి అందులో జమ చేసారు. అలాగే వారికి ప్రోత్సాహక సర్టిఫికెట్లను కూడా అందజేశారు. ఈ సందర్భంగా డి.ఈ.ఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కటిక నిరుపేదరికంలో జీవిస్తూ అతి కష్టంగా విద్యను అభ్యసిస్తుంటారని అన్నారు. వారి చదువులు సజావుగా సాగేందుకు కొంత మొత్తం ఆర్థిక సహాయాన్ని అందించే ఉధార స్వభావం కెనరా బ్యాంక్ వారు కలిగి ఉండడం అభినందనీయమని అన్నారు. కెనరా బ్యాంక్ ఆర్.ఓ కార్యాలయ ఏ.జీ.ఏం బి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఏటా తమ బ్యాంక్ ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విద్యా జ్యోతి స్కీం కింద పేద ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు స్కాలర్షిప్స్ ను అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఇదే స్కీం కింద పాఠశాలల ఉపాధ్యాయులకు హాండ్ లోన్లు, పర్సనల్ లోన్లు, వెహికిల్ లోన్లు, విద్యార్థుల తల్లిదండ్రులకు ఎస్.ఎస్.వై లోన్లు ఇస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ డి.ఏం, చీఫ్ మేనేజర్ సత్యనారాయణ, పలు బ్రాంచీల మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన జర్నలిస్టుల ఇండిపెండెన్స్ డే కప్ క్రికెట్

విన్నర్స్ గా రజనీకాంత్ "బీ" జట్టు, రన్నర్స్ గా పంచరెడ్డి శ్రీకాంత్ "ఏ" జట్టు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇండిపెండెన్స్ డే కప్ క్రికెట్ టోర్నీ విజయ వంతంగా ముగిసింది. క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంతడ్పుల రామకృష్ణ, బైర శేఖర్ నేతృత్వంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ గ్రౌండ్లో ఈ టోర్నీ జరిగింది. అయితే మొదటి రోజు జరిగిన మొదటి మ్యాచ్ లో రజనీకాంత్ కు చెందిన బీ జట్టు వర్సెస్ సుభాష్ వాగ్మారే కు చెందిన సి జట్ల మధ్య జరిగింది. నిర్ణీత 12వ ఓవర్లలో సుభాష్ జట్టు 75 పరుగులు చేయగా బరిలో దిగిన రజనీకాంత్ జట్టు విజయ లక్ష్యాన్ని చేదించి ఫైనల్ కు చేరుకుంది. అనంతరం బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో రజనీకాంత్ జట్టుతో పాటు డ్రాస్ ప్రకారం బై లో ఉన్న పంచరెడ్డి శ్రీకాంత్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పంచ రెడ్డి శ్రీకాంత్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 95 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ బరిలోకి దిగిన రజనీకాంత్ జట్టు చివరి బంతి వరకు ఆడి ఘనవిజయం సాధించింది. ఈ జట్టులో బ్యాట్స్మెన్ వంగరి శ్రీనివాస్, ఆంజనేయులు అద్భుతమైన ఆట తీరును ప్రదర్శించి బౌండరీలు, సిక్సర్లతో జట్టును గెలిపించుకున్నారు. ఈ టోర్నీలో గెలుపొందిన విద్యార్థులకు 78వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రెస్ క్లబ్ లో నిర్వహించే కార్యక్రమంలో బహుమతుల ప్రధానం చేయనున్నారు.

సిఎస్ఐ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అవగాహన ర్యాలీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల సిఎస్ఐ డిగ్రీ కాలేజ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హర్ ఘర్ తిరంగా అవగాహన ర్యాలీని నిర్వహించారు. 12వ తెలంగాణ ఎన్సిసి బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పీ. విష్ణు నాయర్ ఆదేశానుసారం ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ఐ డిగ్రీ కాలేజ్ ఏఎన్ఓ, కెప్టెన్ ఎం. రాజేశ్వర్ మాట్లాడుతూ జాతీయతను, ఐక్యతను చాటడంతో పాటు నేటి యువత మత్తుపదార్థాలు మాదక ద్రవ్యాలకు బానిసలు అవుతూ తమ ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. ఇలాంటి మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను నిషేధించేందుకు ఎన్సిసి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీని నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా బైక్ ర్యాలీతోపాటు పాదయాత్ర చేస్తూ అవగాహన కల్పించినట్లు ఆయన వివరించారు. యువతను ఉజ్వల భవిష్యత్తు దిశగా నడిపించేందుకు సమాజం సహకరించి అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్సిసి క్యాడెట్ లు పాల్గొన్నారు.

జాతీయ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ సాధించిన వల్లూరి అర్జున్‌ను సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

గోవాలో జరిగిన జాతీయ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ పోటీలో గెలుపొందిన వల్లూరి అర్జున్ అనేక విజయాలు సాధించాలని మహాజన వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర యాకన్న అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్ట రిక్షా పుల్లర్ కాలనీ ప్రాంతంలోని అర్జున్ నివాసంలో ఆయనను కలిసి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వల్లూరి అర్జున్ ఇంకా అనేక విజయాలు సాధించి తాను అనుకున్న లక్ష్యాలు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వల్లూరి బాబు, చెమిటి వెంకన్న, చిప్పలపల్లి బాబురావు, కందుకూరి జయశంకర్ మాదిగ, ఎర్ర విజయ్ మాదిగ, నరేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు....

ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఎన్నికల హామీలను అమలు చేయాలి

హామీల సాధనకై ఆగస్టు 22న ఛలో హైదరాబాద్

సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చంద్రన్న

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్

తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి, కార్య వర్గ సభ్యులు చంద్రన్న,గడ్డం సదానందంలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఖిలా వరంగల్ పడమరకోట చమాన్ లోని అమరవీరుల స్తూపం వద్ద సిపిఐ ఎం.ఎల్.మాస్ లైన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 22న చలో హైదరాబాద్ కార్యక్రమ వాల్ పోస్టర్స్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చంద్రన్న, గడ్డం సదానందంలు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పేదప్రజలకు 10 సంవత్సరాలుగా కొత్త రేషన్ కార్డులు లేక ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నింటికీ దూరమ య్యారని, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నేటికీ ఉండడానికి సరైన ఇండ్లు, స్థలాలు లేక, పక్కాగృహాలు నిర్మించుకునే ఆర్థిక స్తోమత లేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు ఎన్నో హామీలను ఇచ్చి, గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా, హామీల అమలుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి,ఇండ్ల నిర్మాణానికి రూ.10 లక్షల రూపాయలు ఇవ్వాలని,పోడు భూములకు పట్టాలిచ్చి,సాగు హక్కులనూ కల్పించాలని,ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,ఏడాదికి రూ.12 వేలు కేటాయించాలని,మహిళలకు,వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన మహాలక్ష్మి, రూ.12 వేల రూపాయల పెన్షన్ ను వెంటనే అమలు చేయాలన్నారు.బీడీ కార్మికులు,ఇతర పెన్షను దారులకు రూ.4016 లు వెంటనే ఇవ్వాలని,అసంఘటిత రంగ కార్మికులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆగస్టు 22న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి పిలుపునిచ్చిందని,ఈ సందర్భంగా హైదరాబాదులో వేలాది మందితో ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ వరంగల్ జిల్లా కార్యదర్శి చిర్ర సూరి, జిల్లా నాయకులు మైదం పాణి, డివిజన్ సహాయ కార్య దర్శి అర్షం అశోక్,పి.డి.ఎస్.యు.రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నర్సింహారావు, జిల్లా నాయకులు వంశీ పాల్గొన్నా రు.

యువజన కాంగ్రెస్ ఎన్నికల ప్రక్రియను ప్రారంభించిన కాంగ్రెస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలను ఐవైసి యాప్ ద్వారా ఎన్నికల ప్రక్రియను టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆకారం రమేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, బండి శంకర్, యువజన కాంగ్రెస్ నాయకులు బుధవారం పట్టణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహించు ఈ ఎన్నికల్లో 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు, ఈ ఓటింగ్లో పాల్గొని, యువజన కాంగ్రెస్ నాయకులను ఎన్నుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కామెర మహేష్ , నీరటి వెంకటేష్, చిప్పకూర్తి శశిధర్, మాయ తిరుపతి, శనిగారపు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 15-08-2024

హర్ ఘర్ తిరంగా మేర ఘర్ పే తిరంగా...

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

హర్ ఘర్ తిరంగా మేర ఘర్ పే తిరంగా అంటున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు నేను సైతం అంటూ బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఇంటి పైన త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు, అనంతరం వారు మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం భారత జాతీయ జెండాతో మాన సంబంధం ఎల్లప్పుడూ వ్యక్తిగతం కంటే అధికారికంగా మరియు సంస్థాగతంగా ఉంటుందిని తెలియజేస్తూ, దేశవ్యాప్తంగా సమిష్టిగా జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేసి దేశ నిర్మాణం పట్ల మన నిబద్ధతను చాటుకుంటూ అందరి హృదయాలలో దేశభక్తి భావాన్ని ప్రేరేపిస్తుందని అందరూ కూడా ప్రతి ఇంటిపై తెలంగాణ ఎగురవేయాలని కోరుకుంటున్నాను అన్నారు, ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, నర్సింగ్, దుర్గా ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన చిలుక

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా దక్షిణ కొరియా దేశాల్లో పర్యటనను విజయవంతంగా ముగించుకొని తిరిగి హైదరాబాద్ కు చేరుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణలో ప్రజా పాలన కొనసాగిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు.

ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షుడిగా వడ్లకొండ రంజిత్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణానికి చెందిన వడ్లకొండ రంజిత్ గౌడ్‌ను ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడిగా నియమిస్తున్నట్లు ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్ తెలిపారు. ఈ మేరకు రంజిత్ కు మంగళవారం పట్టణంలో నిర్వహించిన రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్,ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ సన్మాన సభలో జనక్ ప్రసాద్ చేతుల మీదుగా రంజిత్ గౌడ్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రంజిత్ గౌడ్ మాట్లాడుతూ,తనకు పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర కనీస వేతనాల సలహా మండల చైర్మన్,ఐఎన్టీయూ జాతీయ కార్యదర్శి బి జనక్ ప్రసాద్ కు,పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు,చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి కి,మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు కు,ఐఎన్టీయూసీ నాయకులు కాంపల్లి సమ్మయ్య, దేవి భూమయ్య, పుల్లూరి లక్ష్మణ్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి నరేందర్, సొత్కు సుదర్శన్,నోముల ఉపేందర్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పట్టణంలో అసంఘటిత రంగాల కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పాటు పడతానని తెలిపారు.

తెలంగాణ రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

తెలంగాణ రాష్ట్ర రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గోపి రజక.

టైమ్స్ ఆఫ్ వార్త వలిగొండ

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి అధ్యక్షులు గోపి రజక కొడంగల్ నివాసి మీడియాతో మాట్లాడుతూ.. అసెంబ్లీలో రజక కులస్తుల సంక్షేమ పథకాలతో పాటు ఎస్సీ జాబితాలో తక్షణమే చేర్చే తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని. ఇందిరాగాంధీ తీసుకొచ్చిన 56/1984 ఆర్డినెన్స్ ద్వారా దేశంలో ఉన్న 18 రాష్ట్రాలు దోబీలు ఎస్సి హోదానీ పొందగలిగాయని మిగతా 11 రాష్ట్రాలు పొందలేకపోయారని తెలంగాణ రజక కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చి ఇందిరమ్మ కళలు సహకారం చేయాలని రేవంత్ రెడ్డిని ఈ సమావేశంలో కోరుతూ మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జూపల్లి నాగేష్ జిల్లా మహిళా అధ్యక్షురాలు బండి రాల సుశీల జిల్లా ఉపాధ్యక్షులు ఎలిమినేటి వెంకటేష్ అధ్యక్షతన సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో మైసోల్ల మచ్చగిరి గణేష్ యాదగిరి జాంగిర్ శ్రీనివాస్ బొడ్డుపల్లి సాయిలు అమనగంటి దేవరాజు అంబటి ఆంజనేయులు గొలనుకొండ శేఖర్ గొలనుకొండ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిగా జి రాజేందర్

చంద్రుగొండ టైమ్స్ ఆఫ్ వార్త

చంద్రుగొండ గ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా జి..రాజేందర్ బాధ్యతలు స్వీకరించారు. బుధవారం చంద్రుగొండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో బి అశోక్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకొని బాధ్య తలు స్వీకరించారు. జి.రాజేందర్ లక్ష్మి దేవిపల్లి మండలం అనిశెట్టి పల్లి పంచా యతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న కే ఉపేందర్ ఖమ్మం జిల్లా కూసుమంచి మండలానికి బదిలీ అయ్యారు.

సమాధుల తొలగింపు అవాస్తవం

ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం

పుస్కూరి నర్సింగ రావు, పవన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ పరిసర ప్రాంతంలోని 129/2 సర్వే నెంబర్ లోగల భూమిలో యాపాల్,బస్టాండ్ ప్రాంత ప్రజలకు సంబంధించిన స్మశాన వాటికను కబ్జా చేస్తున్నామని,సమాధులు తొలగిస్తున్నామని కొంతమంది చేసిన ఆరోపణలు అవాస్తవమని,అవి సరైనది కాదని పుస్కూరి నర్సింగ రావు, ఆయన కుమారుడు పుస్కూరి పవన్ రావు,కాంగ్రెస్ నేత సొత్కు సుదర్శన్‌లు స్పష్టం చేశారు.బుధవారం ఊరు మందమర్రి గ్రామంలోని వారి నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ,స్మశాన వాటికను కబ్జా చేస్తున్నామని కొంతమంది చేసిన ఆరోపణలు అవాస్తవమని మరో మార్పు స్పష్టం చేశారు. ఆ సర్వే నెంబర్ లో తమకు 46.100ల భూమి కలదని,జాతీయ రహదారి నిర్మాణంలో సైతం కొంత భూమి కోల్పోయినందుకు ప్రభుత్వం నుండి తమకు నష్టపరిహారం సైతం అందిందని తెలిపారు. ఆ భూమిలో సింగరేణి సంబంధిత భూమి పోగా కొంత భూమిలో పట్టణంలోని యాపల్,పరిసర ప్రాంత ప్రజలు ఆ భూమిలోనే స్మశాన వాటిక గా రెండు,మూడు ఎకరాల పరిధిలో వినియోగించు కుంటున్నారన్నారు. ఆ స్థలంలో స్మారక కట్టడాల కూల్చివేతకు తాము ప్రయత్నించలేదని, మాకు సంబంధించిన మా సర్వే నెంబర్ లోని భూమిని చదును చేస్తుండగా కొంతమంది రాజకీయ నాయకులు కావాలనే, మమ్మల్ని అప్రతిష్ట పాలు చేసేందుకు, ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ, స్మశాన వాటికను కబ్జా చేస్తున్నానని తమపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. తాము స్వచ్ఛందంగా స్మశాన వాటికకు ఇచ్చిన భూమి అని, అవసరమైతే ఇంకొంచెం భూమిని ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, స్మశాన వాటికకు అవసరమైతే అభివృద్ధి పనులకు సైతం సహాయం తప్పక అందజేస్తామని హామీ ఇచ్చారు. స్మశాన వాటికకు సంబంధించిన భూమిని వదిలేసి, మా భూమిని తీసుకుంటామని, దానికి సంబంధించి రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ అధికారులు సహకరించాలని కోరారు. తాము ఏ సమాధిని తొలగించలేదని, కూల్చివేయలేదని, ఎక్కడ దౌర్జన్యం చేయలేదని స్పష్టం చేశారు. ఆ స్థలంలో చెట్ల పెంపకం, కమర్షియల్ వ్యవసాయానికి మాత్రమే భూమిని వినియోగానికి తీసుకువస్తున్నట్లు తెలిపారు. తమ భూమిని వినియోగం లోకి తీసుకువచ్చి, స్థానిక నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు కృషి చేస్తామన్నారు. తమపై వచ్చిన ఆరోపణలు అర్థరహితమని, బనాయించిన కేసులను మేము న్యాయపరంగా ఎదుర్కొంటామని తెలిపారు.

కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

దేశ జనాభాలో 60 శాతం బీసీ జనాభా ఉండగా, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేకపోవడం బాధాకరమని,వెంటనే కేంద్ర ప్రభుత్వంలో బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశంలో అన్ని శాఖలకు కేంద్ర మంత్రులు, సహాయ శాఖ మంత్రులు ఉండగా, కేవలం బీసీ సమాజానికి మంత్రిత్వ శాఖ లేకపోవడం అంటే ఇది పూర్తిగా బీసీ ల పట్ల నిర్లక్ష్య వైఖరిగా తాము భావిస్తున్నామని తెలిపారు. దేశంలో అనేక సంవత్సరాలుగా బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీ సంఘాలుగా ఉద్యమాలు చేస్తున్న గతంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి పార్టీలు, బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయడంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. దీనిని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితిగా తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అన్ని రాష్ట్రాల్లో బీసీ మంత్రి శాఖ ఉన్నట్లుగా, కేంద్రం అన్ని రాష్ట్రాల బీసీ మంత్రిత్వ శాఖను సమన్వయం చేయడానికి కేంద్రంలో సైతం బీసీ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ డిమాండ్ల పరిష్కారానికి, బీసీలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేయడానికి, బీసీ హక్కుల పరిరక్షణకు కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేకపోవడంతో బీసీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ ను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శ్రీపతి రాములు, శాఖపూరి భీమ్ సేన్, కట్కూరి శ్రీనివాస్, అంకం సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యువమోర్చా అధ్యక్షుడు

అవినాష్ పటేల్ జన్మదిన వేడుకలు...

శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

వడ్డేపల్లి రాజేష్ రావు...

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

పాపిరెడ్డి నగర్ డివిజన్ కు సంబంధించిన బీజీవైయం అధ్యక్షుడు మైథం అవినాష్ పటేల్ జన్మదిన సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ని కలవడం జరిగింది. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, అవినాష్ కి శాలువా కప్పి వారి ఆశీస్సులు తెలియచేసారు ఈ కార్యమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంగటి నరేందర్ రెడ్డి, బీజేవైయం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయి కుమార్,శంకర్ రెడ్డి,దుర్గా ప్రసాద్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు...

చెస్ క్రీడాకారులకు బహుమతులు ప్రధానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్జీఎఫ్), జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అండర్-14, అండర్-17 చెస్ పోటీల్లో జోనల్ స్థాయికి ఎంపికైన చెస్ క్రీడాకారులకు టోర్నమెంట్ ముగింపు అనంతరం బహుమతులు అందజేశారు. టోర్నమెంట్ ను ఎస్జీఎఫ్ కార్యదర్శి సిహెచ్ ఫణిరాజ్, మాజీ ఎంపీపీ, చెస్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వజీర్ సుల్తాన్ లు ప్రారంభించగా, జోనల్ స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి ఫణి రాజ్ లు బహుమతులు అందజేశారు.ఈ టోర్నమెంట్లో సుమారు 180 మంది చెస్ క్రీడాకారులు పాల్గొన్నారు. అండర్-14 బాలికల విభాగంలో డి శ్రీహర్షిని, జి అమూల్య, ఈ వందన, ఎం తరుణి, ఆఫియా, ఏ ధరణి, అండర్-14 బాలుర విభాగంలో ఎం భువన రిషి, పి సాయి మణిదీప్, బి అవినాష్, రణవీర్ కృష్ణ, బి ప్రీతం రాజ్, బి సతీష్, అండర్-17 బాలికల విభాగంలో సాయి కీర్తన, జే రాజహంస, పి వైష్ణవి, జే అమూల్య, కే సహస్ర, పి శ్రీఅశ్విత, అండర్-17 బాలుర విభాగంలో ఈ యశ్వంత్, వి మయూర్ కైవల్య రామ్, జే ఇషాన్, జి గోపి, సిహెచ్ శివ, ఎం ప్రవర్ష వర్ధన్ తదితరులు విజేతలుగా గెలిచి, జోనల్ స్థాయికి ఎంపికయ్యారు. సందర్భంగా విజేతలను నిర్వాహకులు, అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చదరంగం అసోసియేషన్ సభ్యులు కొంగుల తిరుపతిరెడ్డి, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఈగ కనకయ్య, ఎస్జీఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి పరిమళ, అన్నదాత రంగు సురేందర్ గౌడ్, పీడీ లు బెల్లం శ్రీనివాస్, నందం శ్రీనివాస్, వరలక్ష్మి, ఇందిర, చీఫ్ ఆర్బిటార్ ఏ కల్పనా, పాఠశాల పిఈటి కే కుమార్, రేణుక, నందన టైలర్ విజయ్ కుమార్, ఆర్గనైజర్ పి శ్రీనివాస్, పిఈటి తిరుమల, అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పీడీ లు, పీఈటి లు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణా స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మలజగ్గారెడ్డిని

కలిసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ కార్యదర్శి కర్క నాగరాజు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణా స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డి ని బషీర్బాగ్ లో ఉన్న వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల భోకేతో శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి,హెచ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ.యన్.టి.యు.సి ప్రధానకార్యదర్శి కర్క నాగరాజు అనంతరం వారు మాట్లాడుతూ నిర్మలజగ్గారెడ్డి నాయకత్వంలో కార్పొరేషన్ బలోపేతం అవుతుంది అని ఆశభావం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఏ.ల్ ఎంప్లాయిస్ యూనియన్ ఐ.యన్.టి.యు.సి డిప్యూటీ ప్రధానకార్యదర్శి పోలేపల్లి శ్రీకాంత్, కర్క మహేష్ తదితరులు పాల్గొన్నారు....

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 15-08-2024

బదిలీపై వెళ్తున్న అధికారికి ఘన సన్మానం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియా ఈ అండ్ ఎం ఏజీఎం గా విధులు నిర్వహించి, బదిలీ పై వెళ్తున్న సింగరేణి అధికారి నాగరాజ్ ను బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో సింగరేణి అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాగరాజ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, ఏరియాలో నాగరాజ్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏరియాలో ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పండుగలాగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకోవాలి

బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ప్రతి ఒక్కరు దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పండుగలాగా ఘనంగా నిర్వహించుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ పిలుపునిచ్చారు.హర్ ఘర్ తిరంగా ర్యాలీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో బిజెపి యువ మోర్చా ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన తిరంగా బైక్ ర్యాలీకి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై,ర్యాలీలో పాల్గొన్నారు.ఈ ర్యాలీ మంచిర్యాల పట్టణంలోని ఐబి చౌరస్తా, బెల్లంపల్లి చౌరస్తా, రైల్వే స్టేషన్,ముఖరం చౌరస్తా, శ్రీనివాస్ టాకీస్ మీదుగా ఓవర్ బ్రిడ్జి శిశు మందిర్ పాఠశాల వరకు మెగా బైక్ ర్యాలీ నిర్వహించగా,ఈ ర్యాలీలో బిజెపి నాయకులు,యువకులు పెద్ద ఎత్తున జాతీయ జెండాలతో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ మాట్లాడుతూ,దేశ ప్రధాని నరేంద్ర మోడీ సూచన మేరకు జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో తిరంగా ర్యాలీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి,అమరులైన వారిని స్మరించుకుంటూ,వారికి ఘనంగా నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి బొలిశెట్టి అశ్విన్,గొలి రాము,అమీరిశెట్టి రాజు,పల్లి రాకేష్,బింగి ప్రవీణ్,జోగుల శ్రీదేవి,రెడ్డిమల్ల అశోక్, ఆరెందుల శ్రీనివాస్,సుజిత్,తిరుమల,చిరంజీవి,ర్నకొండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేకే 5 గనిని సందర్శించిన ఏరియా నూతన జిఎం దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఏరియాలోని కేకే 5 గనిని ఏరియా నూతన జనరల్ మేనేజర్ గా బాధ్యతలు స్వీకరించిన జి దేవేందర్ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ముందుగా ఆయనను గని అధికారులు పుష్ప గుచ్చం అందించి, శాలువతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన గని కార్యాలయంలో గనికి సంబంధించిన వివిధ మ్యాప్ లు, ప్లాన్ లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రోజువారీగా సాధిస్తున్న ఉత్పత్తి లక్ష్యాలను పెంచాలని, ఎల్లప్పుడూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని సూచించారు. అనంతరం గని ఆవరణంలోని మైసమ్మ అమ్మవారి ఆలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఏరియా రక్షణ అధికారి ఎం రవీందర్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, గని మేనేజర్ అల్లావుద్దీన్, గని అధికారులు, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ గ్రామసభ

చంద్రుగొండ టైమ్స్ ఆఫ్ వార్త

2023-24 సంవత్సరంలో నిర్వహించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై బుధవారం చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ఉపాధి హామీలో జరిగినటువంటి అభివృద్ధి పనులు, ఉపాధి హామీ కూలీల వేతనాలు, వివరాలను గ్రామస్తుల నుంచి నేరుగా తెలుసుకోవడం జరిగింది అలాగే ఉపాధి హామీ పథకం కింద నాటిన మొక్కలు 40 శాతం చనిపోయాయని ఆడిట్ సభ్యులు నిర్ధారించారు. ప్రజల నుంచి పూర్తి వివరాలు సేకరించిన అనంతరం ఈనెల 16వ తేదీన శుక్రవారం చందుగొండ రైతువేదికలో అన్ని గ్రామ పంచాయతీల్లో జరిగిన పనులపై ఆడిట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్,ఎంపీఓ ఖాన్, పంచాయతీ కార్యదర్శి జి రాజేందర్, మాజీ జెడ్పిటిసి కొనగండ్ల వెంకటరెడ్డి,గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

పురుగుమందుల పిచికారి సమయంలో జాగ్రత్తలు పాటించాలి

-మొహానికి గుడ్డ అడ్డుగా పెట్టుకొని మందులు పిచికారి చేయాలి

- మండల వైద్య అధికారిని డాక్టర్ కనకం తనూజా

చంద్రగొండ టైమ్స్ ఆఫ్ వార్త

పొలం పనులకు వెళ్లే రైతులు పొలం పనులు చేసే సమయంలో తగు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా సూచించారు. బుధవారం మండల పరిధిలోని వెంకటయ్య తాండ గ్రామ పంచాయితీ వంకనెంబర్ గ్రామంలో డాక్టర్ కనకం తనూజా ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించి. గ్రామంలో 57 మందికి వైద్య పరీక్షల నిర్వహించారు. ఇందులో ఐదుగురు జ్వర బాధితులను గుర్తించి రక్త పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ వర్షాకాలంలో ఇంటి పరిసరాలు పరి శుభ్రంగా ఉండటం వల్ల ఎలాంటి సీజనల్ వ్యాధులు దరి చేరవన్నారు. రైతులు పొలం పనులవద్ద పురుగుమందులు పిచికారి చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలన్నారు. ముఖ్యంగా మందులు స్ప్రే చేస్తున్న సమయంలో మొహానికి గుడ్డలాంటిది కట్టుకోవాలన్నారు. మందులు దూరంగా స్ప్రే చేసే విధంగా ప్రయత్నించాలన్నారు. పురుగు మందులు ఒంటిపై పడటం వల్ల వాంతులు, అతిసారం, అలర్జీ, చర్మకోష వ్యాధులు, తలనొప్పి, జ్వరం, శ్వాసకోస సమస్యలు, అధికంగా వస్తాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రైతులు పొలం వద్దకు వెళ్లి వచ్చిన వెంటనే వేడినీళ్లతో స్థానం చేసి గోరువెచ్చని నీళ్లను తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్.ఎల్.హెచ్.పి రమ్య,హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎం సునీత, నాగరత్నం, పాల్గొన్నారు.

ముత్యాలమ్మకు బోనాలు మర్పించిన మహిళలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

చిన్నగూడూరు మండల కేంద్రంలో బుధవారం శ్రావణమాసం బోనాల పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం గ్రామంలోని గ్రామదేవతలకు మహిళలు నీళ్లు పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం యువతులు, మహిళలు గ్రామంలో బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల నడుమ పూనకాలు ఊగుతూ సంబరంగా ముత్యాలమ్మ గుడి వద్దకు చేరుకొని గుడి చుట్టూ ప్రదక్షణాలు చేసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుని తల్లికి బోనాలు సమర్పించారు.అమ్మవారికి నమస్కరించి ముక్కులు చెల్లించారు.బోనాల వేడుకలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.మండల పరిధిలోని పలు గ్రామాలలో బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గాడి పల్లి నరసయ్య గాడి పల్లి వెంకన్న సుధా గాని నగేష్ మండల కృష్ణ మండల నర్సయ్యతదితరులు పాల్గొన్నారు.

హిందువులపై జరుగుతున్న దాడులను న్యాయవాద సంఘాలు ఖండించడం హర్షనియం

లాయర్స్ ఫోరం ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ

టైమ్స్ ఆఫ్ వార్త సంస్థాన్ నారాయణపురం

బంగ్లాదేశ్లో హిందువుల పై జరుగుతున్న దాడులను ఖండిస్తూ రాష్ట్రవ్యాప్తంగా న్యాయవాదులు వివిధ భారసోసియేషన్ సంఘాల ఆధ్వర్యంలో హిందువులకు అండగా ఉంటామని ర్యాలీలు నిర్వహించారు ముఖ్యంగా భారతదేశంలోనే అతిపెద్ద క్రిమినల్ కోర్టు కాంప్లెక్స్ అయినా నాంపల్లి కోర్టు బారసోసియేషన్ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సివి శ్రీనాథ్ లో ఆధ్వర్యంలో నాంపల్లి కోర్టు బారసోసియేషన్ సభ్యులందరూ కోర్టులో నీరసన ర్యాలీ నిర్వహించి కోర్టు ముందు బైఠాయించి బంగ్లాదేశ్ లోని హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ వారికి అండగా ఉంటామని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చౌటుప్పల్ ఫోర్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ హైదరాబాదు నడిబొడ్డులో ఉన్న భారతదేశంలోనే అతిపెద్ద క్రిమినల్ కోర్ట్ కాంప్లెక్స్ అయినా నాంపల్లి కోర్టు ఆవరణలో సుమారు 1000 మంది న్యాయవాదుల ర్యాలీలో పాల్గొని హిందువులకు అండగా ఉంటామని న్యాయవాదులంతా సంకటితంగా నినాదాలు సంతోషకరం ఇప్పటికైనా హిందువులపై అమానుషంగా దాడులకు పాల్పడే బంగ్లాదేశ్ లోని విధ్వంసకారులు ఖబర్దార్ అని తెలియజేశారు యొక్క కార్యక్రమంలో నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ పాలకవర్గ సభ్యులు రామాంజనేయులు రమేష్ వెంకన్న సీనియర్ న్యాయవాదులు బాలరాజ్ గౌడ్,గంప వెంకటేష,కరికే మల్లేష్, చింతల కృష్ణ,నరేందర్, లక్ష్మణ్ యాదవ్ ,హనుమంతు తిరుపతి వర్మ అనేక మంది న్యాయవాదులు పాల్గొన్నారు

ప్రేమించిన అమ్మాయి దూరమైందని యువకుడి ఆత్మహత్య

ప్రేమించిన అమ్మాయి దూరమైందని మనస్తాపం చెంది ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో బుధవారం ఉదయం చోటు చేసుకుంది. పోలీసు లు, కుటుంబీకుల కథనం ప్రకారం%ొ%%గ్రామానికి చెందిన చౌదరిపేట మల్లేశం కుమారుడు చౌదరిపేట అంజనేయులు(22) సంవత్సరన్నర క్రితం పంజాబ్ రాష్ట్రంలో ప్రయివేట్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ క్రమంలో మెదక్ జి ల్లా చేగుంట మండలం వడియారం గ్రామానికి చెందిన ఓ యువతితో పరిచయమై ప్రేమగా మారింది. గత మూడు నెలలుగావీరి ప్రేమ ప్రయాణం కొ నసాగింది. రెండు వారాల క్రితం ఇరువురు ఎవరికి చెప్పకుండా పెళ్లి చేసుకున్నారు. ప్రేమ పెళ్లి విషయం ఇరువురి ఇళ్లలో తెలవడంతో పరారయ్యారు. దీంతో వారం క్రితం కౌడిపల్లి పోలీస్ స్టేషన్లో రాగా ఇరు కుటుంబాల తల్లిదండ్రులు పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. దీంతో అమ్మాయి వారి తల్లితండ్రులు వెంబడి వెళ్లిపోయింది. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన అంజనేయులు బుధవారం ఇంట్లో అమ్మకు పొలంవద్దకు వెళ్లి వస్తాననిచెప్పి వెళ్లి అక్కడే ఓ చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.

సహకార సంఘ రుణాలు మంజూరు

- రైతులకు కొత్త రుణాలు అందజేస్తున్న చైర్మన్ చందర్ రావు

చంద్రుగొండ టైమ్స్ ఆఫ్ వార్త

గానుగపాడు సహకార సంఘం సొసైటీ కార్యాలయంలో రైతులకు కొత్త రుణాలను సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు అందజేశారు. బుధవారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సొసైటీ చైర్మన్ చెవుల చందర్ రావు, పాల్గొని రైతులకు నూతన రుణాలకు సంబంధించిన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే రైతులకు రూ లక్షా యాభై వేల లోపు ఉన్న రుణాలను రుణమాఫీ చేయడం జరిగింది. అందులో భాగంగా గానుగపాడు సహకార సంఘంలో రుణాలు మాఫీ అయిన వారిలో 336 మందికి రూ కోటి 30 లక్షల రూపాయలు కొత్త రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, సీఈఓ లంక నరసింహారావు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త

ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐ సదుపాయం కల్పించి,విద్యుత్ ప్రమాదంలో మరణించిన కార్మికులకు పది లక్షల ఆర్థిక సహాయం చేయాలని తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జానిపాషా అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు సామ కొండల్ రెడ్డి,జిల్లాఅధ్యక్షులు తోట శ్రవణ్ కుమార్ ఆదేశాల మేరకు తిరుమలగిరి మండల ఇన్చార్జి తహశీల్దార్ జాన్ మహ్మద్ కు వినతి పత్రం అందజేశారు. తహశీల్దార్ సానుకూలంగా స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంధసిరి యాదగిరి, ఉపాధ్యక్షులు అజ్గర్, ప్రధాన కార్యదర్శి తులసి ప్రవీణ్, కోశాధికారి షేక్ ఇమామ్, సహాయ కార్యదర్శి మహేష్, ప్రచార కార్యదర్శి మహేందర్, శోభన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 15-08-2024

వనస్థలిపురంలో ఘనంగా లాలిత్యం హాస్పటల్ ప్రారంభోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

వనస్థలిపురం సహారా రోడ్డులో బుధవారం నూతనంగా ఏర్పాటుచేసిన లాలిత్యం హాస్పిటల్ ను మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్, కాంగ్రెస్ నాయకులు మధుయాష్కి గౌడ్,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా విచ్చేసి మన్సురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి,హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వరరావు,బిజెపి రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షులు సామ రంగారెడ్డి, హాస్పటల్ హాస్పటల్ జనరల్ మేనేజర్ కొండోజు శ్రీనివాస్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ లతో కలసి ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు లాలిత్యం హాస్పిటల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. హాస్పిటల్ కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందరికీ అందుబాటు ధరలో అందించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొనాలన్నారు. అనంతరం హాస్పిటల్ నిర్వాహకులు కొండోజు శ్రీనివాస్, సంతోష్ కుమార్ లు మాట్లాడుతూ వనస్థలిపురం పరిసర ప్రాంతాల ప్రజలకు అనుభవజ్ఞులైన వైద్యులచే మెరుగైన వైద్యాన్ని అందరికీ అందుబాటు ధరల్లో అందించేందుకు లాలిత్యం హాస్పిటల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 24 గంటలు అత్యవసర వైద్య సేవలు సైతం రోగులకు అందుబాటులో ఉంటాయని వైద్యం కోసం హాస్పిటల్ కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తామన్నారు. వనస్థలిపురం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు.

వ్యక్తిత్వ నిర్మాణంలో విద్యార్థి దశ కీలకం

ప్రతి విద్యార్థికి ఒక లక్ష్యం ఉండాలి

టైమ్స్ ఆఫ్ వార్త,నాగారం

కస్తూరి భా గాంధీ పాఠశాల నాగారం నందు బాల రక్ష భవన్ నుండి జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పిల్లల చట్టాలు, వారి సమస్యలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి కౌన్సిలర్ ఏ శోభారాణి గారు మాట్లాడుతూ వ్యక్తిత్వ నిర్మాణంలో విద్యార్థి దశ కీలకం అని అన్నారు సమాజంలో ప్రతి ఒక్కరి విద్యార్థి ఆలోచన విధానం మార్పు రావాలని ప్రతిఒక్కరు భవిష్యత్తుపై లక్ష్యంతో చదువుకోవాలని ప్రతి విద్యార్థికి లక్ష్యం ఉండాలని ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా భవిష్యత్తు కార్యచరణ చేసుకోవాలని చెప్పినారు. తల్లిదండ్రుల మరియు టీచర్స్ మన మీద పెట్టుకున్న ఆశలు,నమ్మకాన్ని భవిష్యత్తు లక్ష్యాన్ని సాధించే విధంగా ఉండాలి.తల్లిదండ్రులకు మరియు టీచర్స్ కి పిల్లలు చదువుతూ మంచి పేరు తేవాలని అప్పుడు మాత్రమే తల్లిదండ్రులకు మీపై బాధ్యత పూర్తిస్థాయిలో నిర్వహించినట్టు అవుతుంది అని చెప్పటం జరిగింది.పాఠశాల దశలో విద్యార్థి పూర్తిస్థాయి అన్ని అంశాలపై అవగాహన చేసుకోవాలని భవిష్యత్తు,తల్లిదండ్రుల,సమాజం ప్రస్తుతం ఉన్న పరిస్థితులు గురించి ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకోవాలని చెప్పినారు. పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అందరి విద్యార్థులను కోరినారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు షిరిన్ మహమ్మద్ మాట్లాడుతూ ఈ పాఠశాల దశలో పిల్లలు తీసుకున్న నిర్ణయాలు మీ జీవితంలో పునాదుల్లా ఉంటాయని తెలిపినారు. మంచి స్నేహాలు మాత్రమే చేయాలని చేడు స్నేహాలు దూరంగా ఉండాలని పెద్దల మీద గౌరవం ఉండాలని ప్రతి ఒక్కరికి విధేయులుగా ఉండాలని చెప్పినారు. ఆడపిల్లలు చాలా ధైర్యంగా ముందుకు వెళ్ళాలి అని తెలిపారు. కార్యక్రమంలో డీసిపీయూ లక్ష్మణ్ పాఠశాల ఉపాధ్యాయురాలు పుష్పలత సునీత శ్రీలత వెంకటరమణ వ పిల్లలు పాల్గొనడం జరిగింది.

మండల ఐసిడిఎస్ సూపర్వైజర్‌గా మంగ

తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త

మండల ఐసిడిఎస్ సూపర్వైజర్‌గా కందుకూరి మంగమ్మ బుధవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. గతంలో అంగన్వాడి సూపర్వైజర్ గా అడ్డగూడూరు, మోత్కూరు మండలాల్లో దీర్ఘకాలికంగా పనిచేసి ఆ ప్రాంతంలో అంగన్వాడి విద్యను పటిష్టం చేయడంలో కీలకపాత్ర పోషించారు. కొంత కాలంగా అక్కడ పని చేసి అంగన్వాడీ సిబ్బందితో పాటు అధి కారుల మన్నలను పొందారు ప్రతిరోజు క్రమం తప్ప కుండా అంగన్వాడి పాఠశాలను సందర్శిస్తూ ప్రభుత్వం నుంచి అందే పోషకాలు వస్తువులు సక్రమంగా అందించేలా చర్యలు తీసుకున్నారు. అంగన్వాడి టీచర్ గా మొదలైన ప్రస్థానం సూపర్వైజర్ గా నియామకమై ఎంతో కృషి చేశారు. నేడు తిరుమలగిరి మండలం సూపర్వైజర్ గా నియామకం కావడంతో అంగన్వాడి సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

జిన్నేల వాగు బ్రిడ్జి కోసం గ్రామస్తుల నిరసన...!

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండలం గుండం రాజు పల్లి గ్రామస్తులు వాగు దాటేందుకు బ్రిడ్జి కావాలని నీటిలో దిగి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా దొంతు స్టాలిన్ మాట్లాడుతూ గుండంరాజుపల్లి శివారులో జిన్నేల వాగు దాటడానికి గ్రామస్తులు దశాబ్దాలు గా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అన్నారు. వర్షాకాలం రాగానే విద్యార్థులు,గ్రామస్తులు వాగు దాటి రాకపోకలు చేయలేక అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు,ప్రజా ప్రతినిధులు స్పందించి జిన్నెలా వాగు పై బ్రిడ్జి నిర్మించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వారి వెంట యూత్ సభ్యుల తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి గవర్నమెంట్ హాస్పటల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సీజనరల్ జ్వరాలు ప్రబలకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

డాక్టర్లు అందుబాటులో ఉండాలి

తేజస్ నంద్ లాల్ పవార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలో ఉన్న గవర్నమెంట్ ఆసుపత్రిని తనిఖీ చేసిన సూర్యాపేట జిల్లా కలెక్టర్ హాస్పిటల్ లో ఉన్న బ్లడ్ శాంపిల్ గదిలోనికి వెళ్లి శాంపిల్స్ రెగ్యులర్ గా పంపిస్తున్నారా లేదా ఎన్ని కలెక్ట్ అవుతున్నాయి అని ఎల్టిని అడిగి తెలుసుకున్నారు. ఓపి రికార్డులను యావరేజ్ గా ఎంత ఉంటుంది అని పరిశీలించారు. పేషెంట్లకు అందించే భోజన వసతులను పరిశీలించి పేషెంట్లకు ఏ విధమైన ఫుడ్ అందించాలో సూచించారు. హాస్పిటల్ లో ఉన్న ప్రతి గదిని చెక్ చేసి మెడికల్ స్టోర్ కు వెళ్లి రికార్డులను పరిశీలించి స్టాక్ ఎంత ఉంది అని అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ కు అంబులెన్స్ డాక్టర్ల కొరత లేకుండా చూస్తానని విలేకరుల సమావేశంలో తెలియజేశారు.హాస్పిటల్లో పని చేసే ప్రతి ఒక్కరూ సకాలంలో విధులకు హాజరై రోగులకు ఏ ఇబ్బంది కలగకుండా వైద్యం అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిర్మల్ కుమార్ సార్ డాక్టర్స్ హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

కోల్‌కతా డాక్టర్‌పై సామూహిక అత్యాచారం

కోల్‌కత: కోల్‌కతలోని ఆర్‌జీ కర్ ఆసుపత్రిలో హత్యకు గురైన 31 సంవత్సరాల పోస్టు గాడ్యుయేట్ ట్రెయినీ డాక్టర్‌పై సామూహిక అత్యాచారం జరిగినట్లు పోస్టు మార్టమ్ నివేదిక సూచిస్తోందని ప్రభుత్వ వైద్యుల సంఘం అఖిల భారత సమాఖ్య అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ సుబర్ణ గోస్వామి వెల్లడించారు. ట్రెయినీ డాక్టర్ శరీరంపై ఉన్న గాయాలను బట్టి అవి ఒక వ్యక్తి వల్ల అయ్యేవి కావని అర్థమవుతుందని ఆయన చెప్పారు. మృతురాలి మర్మాంగంలో 151 గ్రాముల వీర్యం లభించినట్లు పోస్టు మార్టమ్ నివేదిక వెల్లడించిందని, అయితే అంత ఎక్కువ పరిమాణంలో వీర్యం ఒక వ్యక్తికి చెందినది ఉండదని డాక్టర్ గోస్వామి ఒక ఆంగ్ల చానల్‌తో మాట్లాడుతూ తెలిపారు. దీన్నిబట్టి చూస్తే ఈ హత్యాచారంలో ఒకరి కన్నా ఎక్కువ మంది ఉండవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఈ అమానవీయ ఘటన వెనుక చాలామంది పాత్ర ఉండవచ్చని బాధితురాలి కుటుంబ సభ్యులు కూడా అనుమానం వ్యక్తం చేశారని ఆయన గుర్తు చేశారు. బాధితురాలి శరీరంపై ఉన్న గాయాలు, జరిగిన బల ప్రయోగం ఒక వ్యక్తి చేసిన పని కాదని ఆయన అన్నారు. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే కెజి కర్ ఆసుపత్రిలోని సెమినార్ హాలులో శుక్రవారం ఉదయం అర్ధనగ్న స్థితిలో ట్రెయినీ డాక్టర్ మృత దేహం లభించింది. ఈ కేసుకు సంబంధించి కోల్‌కత పోలీసుకు చెందిన మున్సిపల్ వాలంటీర్ సంజయ్ రాయ్‌ను పోలీసులు అదెస్టు చేశారు. బాధితురాలిని గొంతు నులిమి చంపివేసినట్లు పోస్టు మార్టమ్ నివేదిక నిర్ధారిస్తోంది. గొంతు నులమడంతో ఆమె థైరాయిడ్ కార్టిలేజ్ విరిగిపోయింది. ఆమె మర్మాంగం వద్ద లోతైన గాయం ఉంది. వికృత లైంగికత కారణంగా ఈ గాయం జరిగినట్లు పోస్టు మార్టమ్ నివేదిక పేర్కొంది. అంతేగాక ఆమె నడుము, పెదాలు, చేతి

వేళ్లు, ఎడమ కాలుపై కూడా గాయాలు ఉన్నాయి. ఆమె రెండు కళ్లు, నోటి నుంచి రక్తం కారుతున్నట్లు పోస్టు మార్టమ్ నివేదిక పేర్కొంది. అత్యాచారం జరిగిన సమయంలో బాధితురాలు అరవకుండా ఆమె ముక్కును, నోటిని మూశారని, ఆమె తలను గోడకు అదిమిపెట్టారని పోస్టు మార్టమ్ నివేదిక పేర్కొంది. ఆమె ముఖంపై రక్కినట్లు గీతలు ఉన్నాయని నివేదిక తెలిపింది. ఆమె గట్టిగా అరవకుండా ఆమె నోటిని, గొంతును చాలాసేపు అదిమిపెట్టినట్లు నివేదిక తెలిపింది. బాధితురాలి కాళ్లు బాగా విడదీసినట్లు ఉన్నాయని ఆమె కుటుంబ సభ్యుల పేర్కొన్నారు. ఆమె కళ్ల జోడు పగిలిపోయిందని, ఆమె రెండు కళ్లలో అద్దాలు గుచ్చుకున్నాయని, గొంతు నులమడంతో ఆమె మరణించిందని బాధితురాలి బంధువు ఒకరు తెలిపారు.

సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణ చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి
- వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన జీవనం కల్పించాలి
- విద్యార్థులకు అందించే ఆహారం, త్రాగునీరు పట్ల అప్రమత్తంగా ఉండాలి
- స్వచ్ఛదనం- పచ్చదనం స్ఫూర్తి క్షేత్రస్థాయిలో కొనసాగించాలి
- సీజనల్ వ్యాధుల నివారణ తదితర అంశాల పై జిల్లా కలెక్టర్ లతో

వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి వివిధ ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత అధికారులతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వసతి గృహాల స్థితిగతులు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమ అమలు వంటి పలు అంశాలను సీఎస్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల వ్యాప్తి నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పారిశుధ్య నిర్వహణ పట్ల అధిక శ్రద్ధ చూపించాలని, గ్రామాలలో పట్టణాలలో చెత్త ఎక్కడ పేరుకు పోకుండా చూడాలని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో వైరల్ వ్యాధి గ్రస్తులకు మెరుగైన వైద్యం అదే విధంగా చూడాలని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన మేర మందులు, టెస్టింగ్ కిట్లు అందుబాటులో పెట్టాలని తెలిపారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ వసతి గృహాలలో పారిశుద్ధ్య మెరుగు పర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలోని ఉన్నతాధికారులు వసతి గృహాల సందర్శించి విద్యార్థులకు అవసరమైన కనీస సదుపాయాలు ఉండెలా చూడాలని, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతను పరిశీలించాలని సీఎస్ సూచించారు. వసతి గృహాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా తగిన పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9 వరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం అమలు చేశామని, ఈ స్ఫూర్తి క్షేత్రస్థాయిలో నిరంతరం కొనసాగేలా చూడాలని అన్నారు. ప్రతి నెలా 3వ శనివారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం అమలు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జెడ్పి సీఈవో నర్మదా, డిపిఓ హరిప్రసాద్, డీఈవో రామారావు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

పసిపిల్లల నోటికాడి ముద్దను గుంజుకొని తింటున్న అంగన్వాడీ టీచర్

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన ఈసం దేవిక అంగన్వాడీ టీచర్ సెంటర్ నెంబర్-1 గత కొన్ని నెలలుగా విద్యార్థులు తమ సెంటర్కి వెళ్లకున్న వారి యొక్క పేరు రిజిష్టర్ బుక్ లో నమోదు చేసి వారికి రావాల్సిన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పౌష్టిక ఆహారాన్ని పిల్లలకు చెందకుండా టీచర్ తీసుకోవడం పట్ల విద్యార్థుల తల్లితండ్రులు అడిగితే సరైన సమాధానం చెప్పకుండా దాటవేస్తున్నారు ఈ సంఘటన పైన సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని టీచర్ ని సస్పెండ్ చెయ్యాలనీ కోరిన పిల్లల తల్లిదండ్రులు

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHNANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948289066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం, 15-08-2024

బీజేవైఎం వర్ధన్నపేట నియోజకవర్గ యువమోర్చా కన్వీనర్‌గా చెంగల సురేష్

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

భారతీయ జనతా యువమోర్చా వర్ధన్నపేట నియోజకవర్గ కన్వీనర్ గా చెంగల సురేష్ ను బీజేవైఎం జిల్లా అధ్యక్షులు భరత్ వీరు నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....గత 10 సంవత్సరాలుగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘంలో పనిచేస్తూ, హిందూ జాతీయతా భావాలు కలిగిన కట్రియాల గ్రామానికి చెందిన చెంగల సురేష్ ని భారతీయ జనతా యువమోర్చా వర్ధన్నపేట మండల అధ్యక్షునిగా, శక్తి కేంద్ర ఇన్చార్జిగా పని చేసిన విధానాన్ని గుర్తించి, తన నుండి మరిన్ని సేవలు వినియోగించుకోవాలని నియమించడం జరిగిందన్నారు. సురేష్ మాట్లాడుతూ..... నా నియామకానికి సహకరించిన రాష్ట్ర ఓబీసీ నాయకులు జడ సతీష్, జిల్లా బిజెపి నాయకులు కుందూరు మహేందర్ రెడ్డి, మాజీ జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి నూనె అనిల్, రాష్ట్ర బీజేవైఎం కోఆర్డినేటర్ శ్రావణ, బీజేవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్ లకు ధన్యవాదాలు తెలిపారు.

భార్య గొంతు నులిమి చంపిన భర్త

భార్య గొంతు నులుమి భర్త హత్య చేసిన ఘటన బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. పట్టణ సీఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. చిలుకూరు గ్రామానికి చెందిన దాసోజు బ్రహ్మచారి తన భార్య సరిత (31) పట్టణంలోని శ్రీరాంనగర్ కాలనీలో కిరాయి ఇంట్లో నివాసం ఉంటున్నారు. బ్రహ్మచారి డోర్ పాలిష్ వర్క్‌చేస్తూ , అతని భార్య సరిత ప్రైవేట్ స్కూల్ నందు టీచర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. గత కొద్ది రోజులుగా వారి కుటుంబ విషయంలో వారిద్దరి మధ్య గొడవలు జరుగుతున్నాయని, బ్రహ్మచారి కొద్ది రోజులుగా మద్యానికి బానిసయ్యాడని, బుధవారం రోజున ఉదయం సుమారు 6 గంటల సమయంలో బ్రహ్మచారీ తన భార్య తో గొడవపడి ఇంటిలో ఉన్న జి వైర్ తన భార్య మెడకు చుట్టి బలంగా లాగి హత్య చేసాడని తెలిపారు. మృతురాలి తల్లి రాములమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, కాగా బ్రహ్మచారి సరితలు 2014లో కులాంతర వివాహం చేసుకున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

టైమ్స్ఆఫ్ వార్త-ఐనవోలు:

హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీలో కంజర్ల భాస్కర్ నూతన అధ్యక్షుడిగా, గౌరవ అధ్యక్షుడిగా ఆరూరి అశోక్, ఉపాధ్యక్షులుగా బర్ల నవీన్, కంజర్ల సునీల్, ప్రధాన కార్యదర్శి బర్ల ప్రదీప్, కోశాధికారి కంజర్ల అరవింద్, ప్రచార కార్యదర్శి తాటికాయల రాజు,ముఖ్య సలహాదారులు బర్ల కుటుంబం, కంజర్ల శ్రీను, అరూరి ఏలియా లను ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకోవడం జరిగిందని అధ్యక్షులు కంజర్ల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ సూచించిన సన్మార్గంలో మనం నడుస్తూ, అంటరానితనాన్ని రూపుమాపాలని, అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కు ఎన్నో అవమానాలు, అవంతరాలు ఎదురైనా తన చదువునే ఆయుధంగా మలుచుకుని, తన జీవితంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా వాటిని ఎదుర్కుని చదువుతో ఉన్నత శిఖరాలను చేరుకున్నాడని అన్నారు. అంబేద్కర్ సమ సమాజంలో అందరూ సమానులే అన్న మాటలను యువత స్ఫూర్తిగా తీసుకుని, ఉన్నత చదువులు చదివి, ఉన్నతమైన శిఖరాలను అధిరోహించి, సన్మార్గంలో నడవాలని సూచించారు.

కొత్తగా 223 పంచాయతీలు

హైదరాబాద్ : రాష్ట్రంలో కొత్త గా 223 గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైంది. కొత్త పంచాయతీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లాల అధికారులను ఆదేశించింది. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు కొత్త పంచాయతీలకు కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. కొత్త పంచాయతీల ఏ ర్పాటుతో తెలంగాణలో పంచాయతీల సంఖ్య 12, 991కు చేరింది. ఇప్పటి వరకు 12,769 గ్రామ పంచాయతీలు ఉండేవి. కొత్తగా 223 పంచాయతీలను ఏర్పాటు చేశారు. అలాగే ఒక పంచాయతీని మున్సిపాల్టీగా ఏర్పాటు చేశారు. దీంతో పంచాయతీల సంఖ్య 12,991కు చేరింది. మున్సిపాలిటీగా ములుగు : ములుగు మేజర్ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్త పంచాయతీల ఏర్పాటుతోపాటు ములుగును మున్సిపాలిటీగా ఏర్పాటు చేసింది.

ప్రపంచంతోనే పోటీ

(మొదటి పేజీ తరువాయి)..

హైదరాబాద్‌లో ప్రారంభమైన ఈ సంస్థ లక్ష మందికిపైగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు. తాము నిర్మించే భవిష్యత్ (ఫ్యూచర్) సిటీలో కూడా కాగ్నిజెంట్ ప్రాంగణం ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రం, దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే పారిశ్రామిక విధానం పారదర్శకంగా ఉండాలని, పెట్టుబడిదారులను ప్రోత్సహించే విధానం ఉండాలని తమ ప్రభుత్వం విశ్వసిస్తుందని తెలిపారు. అందుకే ప్రభుత్వం మారినా విధానాల్లో మార్పు చేయలేదనీ, ఇంకా వేగంగా, పారదర్శకంగా, పట్టుదలతో తాము పనిచేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్ నగరం ఒక్క రోజులో అభివృద్ధి చెందలేదనీ, అంచలంచలుగా ఎదుగుతూ వచ్చిందని చెప్పారు. దావోస్ పర్యటనలో తాము కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కాగ్నిజెంట్ అమెరికన్ ప్రెసిడెంట్, ఈవీపీ సూర్య గుమ్మడితో క్యాంపస్ విస్తరణపై చర్చించామన్నారు. కేవలం ఆరునెలల్లోనే వారు స్పందించి ఇక్కడ క్యాంపస్ విస్తరణ పూర్తి చేసి, మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ వంటి విభిన్న రకాల ప్రతిభను అన్వేషిస్తున్నదనీ, దానికి అవసరమైన నైపుణ్యాల అభివృద్ధికి వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాగ్నిజెంట్ ఈవీపీ, కాగ్నిజెంట్ అమెరికన్ ప్రెసిడెంట్ సూర్య గుమ్మడి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కాగ్నిజెంట్‌కు 3.46 లక్షల మంది ఉద్యోగులు ఉంటే, దానిలో భారతదేశంలో 2.40 లక్షల మంది, వారిలో 57 వేల మంది హైదరాబాద్‌లోనే ఉన్నారని వివరించారు. దానిలోనూ 39 శాతం మంది మహిళలే ఉన్నారని చెప్పారు. హైదరాబాద్‌తో తమది వ్యూహాత్మకమైన పెట్టుబడి అనీ, స్థానికంగా ప్రతిభావంతులైన యువతకు ఉపాధి కల్పిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఏఐ, ఎంఎల్, డేటా ఇంజినీరింగ్, ఐవోటీలో కట్టింగ్ ఎడ్జ్ సమస్యలకు ఈ కేంద్రం పరిష్కారం చూపిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు

ప్రభుత్వ భూమి కబ్జా...!

- ఒకవైపు 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాల పనులలో అధికారులు..
- మరోవైపు భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన గల ప్రభుత్వ స్థలం కబ్జా?
- రెడీమేడ్ కంటైనర్ షాప్ వేసేందుకు ముమ్మరంగా పనులు?
- చోద్యం చేస్తున్న మున్సిపల్ అధికారులు..
- అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు.
- భవిష్యత్తులో టౌన్ పోలీస్ స్టేషన్‌కు పొంచి ఉన్న ప్రమాదం?
- అక్రమ నిర్మాణ డబ్బాలలో అసాంఘిక శక్తులు ఆశ్రమం పొంది తీవ్రవాద చర్యలు పాల్పడితే..?

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

89 సంవత్సరాల బ్రిటిష్ పాలన తర్వాత 1947లో స్వాతంత్ర్యం పొందిన చారిత్రాత్మక ఘట్టాన్ని స్మరిస్తూ 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని (15 ఆగస్టు 2024) గురువారం జరుపుకునే సందర్భంగా ప్రభుత్వ అధికారులందరూ పనులలో నిర్మాణమై ఉన్న సమయాన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో కలిగి ఉన్న టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన గల చిన్న నీటి పారుదల శాఖ ప్రభుత్వ భూమిలో ఆ శాఖ అధికారులు అక్షేపించిన కొందరు అక్రమ నిర్మాణానికి అందరూ చూస్తుండగానే పట్టపగలే పూనుకోవడం చర్చనీయంగా మారింది. పూర్వం భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ వసుంధర థియేటర్ ముందు ఉండేది. అప్పట్లో ఉగ్రవాద చర్యలు చోటు చేసుకుంటున్న సందర్భంగా మాజీ హెూం శాఖ రాష్ట్ర మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి పోలీస్ స్టేషన్‌లో జాతీయ రహదారిపై ఉండాలని నిర్ణయించుకోవడం జరిగింది. తదనంతరం భువనగిరి, బీబీనగర్, యాదగిరిగుట్ట, ఆలేరు పోలీస్ స్టేషను ఆధునీకరిస్తూ మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మాణాలకు అప్పటి ఇరిగేషన్ ప్రభుత్వం పూనుకుంది. ఈ మేరకు ఈ పోలీస్ స్టేషన్‌లని మోడల్ పోలీస్ స్టేషన్లుగా నిర్మించడం జరిగింది. భువనగిరిలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి జగదల్పూర్ చౌరస్తాలో కలిగి ఉన్న చిన్న నీటి పారుదల శాఖ చెందిన భూమిలో మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మించేందుకు స్వర్గీయ ఎలిమెంట్ మాదిరెడ్డి ప్రభుత్వంతో అనుమతులు పొంది ర్ణయించడం జరిగింది. అదేవిధంగా బీబీనగర్ గ్రామంలో పోలీస్ స్టేషన్‌ను జాతీయ రహదారి పక్కన కలియున్న ప్రభుత్వ భూమిలో మోడల్ పోలీస్ స్టేషన్ నిర్మాణాలను చేపట్టడం జరిగింది. ఎంతో కష్టపడి అప్పటి ప్రభుత్వ నుండి అనుమతులు పొంది నిర్మించిన భువనగిరి పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవానికి ముందే సర్గే హెల్మెట్ మాధవరెడ్డి ఘట్కేసర్ బాబు పేలుళ్ల సంఘటనలో అకాల మృతి చెందడంతో, తదనంతరం ఆయన సతీమణి, మాజీ మంత్రి ఎలిమినేటి ఉమా మాధవరెడ్డి భువనగిరి పోలీస్ స్టేషన్ ను అట్టహాసంగా ప్రారంభించారు. అంతేగాక అప్పట్లో ఉగ్రవాదులు, అసాంఘిక శక్తులతో ఎటువంటి ప్రమాదం చోటు చేసుకోకుండా నలుమూలల పహారా ఉండే తరహాలో మోడల్ పోలీస్ స్టేషన్ లను నిర్మించారు. తదనంతరం హన్మకొండ హైదరాబాద్ జాతీయ రహదారిపై కలిగి ఉన్న భువనగిరి రహదారిని మాజీ ఎమ్మెల్యే పళ్ళ శేఖర్ రెడ్డి హయంలో భువనగిరి రోడ్డు వెడల్పు కార్యక్రమం 25 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో భువనగిరి కోర్టు ప్రాంగణముందున్న వ్యాపారస్తుల దుకాణాలు తొలగించడంతో రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన కలిగి ఉన్న చిన్న నీటిపారుదల శాఖ కార్యాలయం ముందున్న స్థలంలో 25 మందికి చిన్నపాటి దుకాణాలు నిర్మించేందుకు ప్రభుత్వం నుండి అనుమతి పొంది భువనగిరి టౌన్ పోలీస్ స్టేషన్ పక్కన ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండా సుమారు 25 ఫీట్ల ఖాళీ స్థలాన్ని వదిలి వారికి అందజేయడం జరిగింది. ఈ మేరకు భువనగిరి మున్సిపల్ కమిషనర్ వారికి అలాట్ మెంట్ ఉత్తర్వులను అందజేయడం జరిగిన విషయం తెలిసిందే. అంతేగాక ఈ చిరు వ్యాపారస్తుల ముందు టాక్సీ డ్రైవర్లు తమ వాహనాలను రోడ్లపైనే ఉంచే వారికి అప్పట్లో మాజీ ఎమ్మెల్యే ఖాళీ ప్రభుత్వ స్థలాన్ని చూపిస్తే పార్కింగ్ స్థలం మంజూరు చేయిస్తానని మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ. మళ్లీ యధా స్థితిలో ట్రాక్స్ చేయడం వలన వాహనాలను పోలీస్ స్టేషన్ పక్కనుండి చిన్న నీటి పారుదల శాఖ గేటు వరకు వారి వాహనాలను పార్కింగ్ చేస్తూ ఉన్న సంగతి కూడా పట్టణ ప్రజలకు తెలిసిందే. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ పక్కన ఖాళీ ఉన్న స్థలం పై కన్నేసిన ఒక వ్యక్తి గత కొన్ని నెలల క్రితం చిన్నపాటి డబ్బా వేసి ఉంటున్న సంగతి కూడా తెలిసింది. అయితే ఈ సమయాలలో కొందరు గత రెండు రోజులుగా ప్రభుత్వ స్థలాన్ని చనువు చేస్తుండగా చిన్న రెడ్డి శాఖ వారిదల అధికారులు ఆక్షేపణ తెలిపినప్పటికీ వారు కూలివారితో స్థలాన్ని ఆక్రమించుకొనుటకు క్రీస్తు ప్రయత్నిస్తున్న మున్సిపల్ అధికారులు గాని, ప్రక్కనే ఉన్న పోలీస్ అధికారులు గాని పట్టించుకోవడం చూస్తుంటే భువనగిరిలో మున్సిపల్ టౌన్

ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నట్లు విద్యుతమవుతుందని పలువురు భావిస్తున్నారు. ఇదిలా ఉండగా భవిష్యత్తులో టౌన్ పోలీస్ స్టేషన్ కు కొద్ది దూరంలో ఆనుకొని ఉన్న ఖాళీ స్థలంలో డబ్బాలు నిర్మిస్తే అందులో అసాంఘిక శక్తులు ఆశ్రమం పొంది ఎటువంటి ఉగ్రవాద చర్యలు పాల్పడితే పోలీస్ స్టేషన్ కు భద్రత ఉంటుందా అన్న అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. ఈ విషయంపై భువనగిరి రాచకొండ ఏసీబీ గారికి సంప్రదిస్తే మున్సిపల్ అధికారులకు ముందుగా ఫిర్యాదు చేయమని కోరారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విచారణ జరిపి అక్రమ నిర్మాణాలపై చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే ఇప్పటికే అక్రమ నిర్మాణాలకు నిలయంగా మారిన భువనగిరి పట్టణం అడ్డు అదుపు లేకుండా అడుగు అడుగున అక్రమ నిర్మాణాలే దర్శనం ఇవ్వబడునున్నాయి.

కాంగ్రెస్ అప్పుల ఊబిలోకి నెట్టింది

(మొదటి పేజీ తరువాయి)..

15వ ఆర్థిక సంఘం నుంచి అందిన రూ.500 కోట్ల నిధులను పంచాయతీలకు ఎప్పుడు ఇస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉపాధి హామీ పథకం, ఆరోగ్య మిషన్ నుంచి వచ్చిన రూ.2,100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించారో ప్రజలకు చెప్పాలన్నారు. మొత్తం 12,769 పంచాయతీల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలే రూ.4,305 కోట్లు ఉన్నాయన్నారు. మునిసిపాలిటీల్లో అత్యవసర మరమ్మతులకు కూడా పైసలు లేవని, రూ.1,200 కోట్లకుపైగా పెండింగ్ బిల్లులను ఇంకెప్పుడు విడుదల చేస్తారన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా పర్యవేక్షిస్తున్న మునిసిపల్ శాఖకే నిధుల కొరత ఉంటే, ఇతర శాఖల పరిస్థితి ఏమిటని కేటీఆర్ ప్రశ్నించారు. గ్రేటర్‌తో పాటు రాష్ట్రంలోని 12 కార్పొరేషన్లు, 129 మునిసిపాలిటీల్లో కనీసం కార్మికులకు వేతనాలు చెల్లించలేని దుస్థితి ఏర్పడిందన్నారు.

ముస్తాబైన ఎర్రకోట

(మొదటి పేజీ తరువాయి)..

జనరల్ భవనీశ్ కుమార్‌ను ప్రధానమంత్రికి రక్షణ శాఖ కార్యదర్శి పరిచయం చేస్తారు. ఢిల్లీ ప్రాంత జీవోసీ నరేంద్ర మోడీని సెల్యూటింగ్ బేస్‌కు తీసుకువెళ్తారు. అక్కడ సంయుక్త అంతర్‌సేవలు, ఢిల్లీ పోలీసు సిబ్బంది ప్రధానమంత్రికి జనరల్ సెల్యూట్ చేస్తారు. తరువాత ప్రధాన మంత్రి గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు. ప్రధానమంత్రికి గౌరవ వందనాన్ని సమర్పించే బృందంలో సైనిక, నౌకాదళ, వాయుసేన, ఢిల్లీ పోలీసు నుంచి ఒక్కో అధికారి, 24 మంది సిబ్బంది చొప్పున ఉంటారు. గౌరవ వందనానికి కమాండర్ అరుణ్ కుమార్ మెహతా నేతృత్వం వహిస్తారు. ఆర్మీ బృందానికి మేజర్ అరుణ్ సింగ్, నౌకాదళ బృందానికి లెఫ్టినెంట్ కమాండర్ గులియా భావేశ్ ఎన్‌కె, వాయుసేన బృందానికి స్క్వాడ్రన్ లీడర్ అక్షర ఉనియల్ నేతృత్వం వహిస్తారు. ఢిల్లీ పోలీసు బృందానికి అదనపు డీసీపీ అనురాగ్ ద్వివేది నేతృత్వం వహించనున్నారు. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రధాన మంత్రి ఎర్రకోట ప్రాంగణంలోకి వెళ్తారు. అక్కడ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ సహాయ మంత్రి సంజరు సేథ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనీల్ చౌహాన్, చీఫ్ ఆఫ్ ది ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, చీఫ్ ఆఫ్ ది నేవల్ స్టాఫ్ అడ్మైరల్ దినేశ్ కే త్రిపాఠి, చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ వికె చౌదరి అభినందనలు తెలుపుతారు. జాతీయ జెండాను ఎగురవేయడానికి ఢిల్లీ ప్రాంత జీఓసీ ప్రధానమంత్రిని వేదిక వద్దకు తీసుకువెళ్తుంది. జాతీయ జెండా ఎగురవేయడానికి ప్రధానమంత్రికి లెఫ్టినెంట్ సంజీత్ సింగ్ సహాయకులుగా ఉంటారు. 1,721 ఫీల్డ్ బ్యాటరీ(సెరిమోనియల్)కు చెందిన శౌర్యవంతులైన సైనికులు ఒకేసారి 21 గన్ సెల్యూట్ చేస్తారు. ఇందుకు దేశీ 105 ఎంఎం లైట్ ఫీల్డ్ తుపాకులను ఉపయోగిస్తారు. ఎగురవేసిన తరువాత మువ్వన్నెల జెండా 'రాష్ట్రీయ వందనం' అందుకుంటుంది. ప్రధానమంత్రి జాతీయ జెండాను ఎగురవేయగానే భారత వాయు సేనకు చెందిన రెండు ధ్రువ్ అధునాతన తేలికపాటి హెలికాప్టర్లు లైన్ ఆస్ట్రన్ పద్ధతిలో వేదికపై పూలరేకులను చల్లుతాయి. అనంతరం ప్రధానమంత్రి జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. ఆయన ప్రసంగం ముగిసిన తర్వాత నేషనల్ కాడెట్ కోర్స్ (ఎన్‌సిసి)కి చెందిన కాడెట్లు జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. దేశవ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన మొత్తం 2,000 మంది బాల, బాలిక క్యాడెట్లు(ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) ఈ వేడుకల్లో పాల్గొంటారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066